# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజులా దాసు

తెలంగాణ గురువారం, 23 - అక్టోబర్ 2025 సంపుటి : 16 సంచిక : 84 పేజీలు 08 వెల : 6/-


# రెండేళ్లలో ఉస్మానియా నూతన ఆసుపత్రి

### వందేండ్ల అవసరాలకు తగినట్టు వసతుల కల్పన

### పనుల తీరుపై తరచూ క్షేత్ర స్థాయిలో తనిఖీ : సీఎం రేవంత్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం రెండేళ్లలో పూర్తి చేయాలని సిఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణంపై తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. నూతన ఆసుపత్రి అవసరాలకు తగినట్లుగా అధునాతన వైద్య పరికరాలను సమకూర్చుకోవాలని, ఇందుకు సంబంధించి తగిన ప్రణాళికలు సి ద్ధం చేయాలని అధికారులను సిఎం ఆదేశించారు. అధునాతన పరికరాల ఏర్పాటుకు తగినట్లుగా గదులు, ల్యాబ్‌లు, ఇతర నిర్మాణలు ఉండాలని ఇంజనీరింగ్ అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ఆసుపత్రి నిర్మాణ పనులతో పాటు స్థానికులకు ఇబ్బంది లేకుండా చుట్టూ రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఆయన ఆదేశించారు. ఆసుపత్రి నిర్మాణ పనుల వేగవంతానికి వైద్యారోగ్య శాఖ, పోలీసు, జీహెచ్‌ఎంసీ, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని సిఎం ఆదేశించారు. ఈ కమిటీ క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ప్రతి పది రోజులకోకసారి సమావేశమై ఏవైనా సమస్యలుంటే పరిష్కరించుకుంటూ పనులు ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం పూర్తయ్యాక అక్కడి బందోబస్తు ట్రాఫిక్ విధుల నిర్వహణకు సంబంధించి ముందుస్తుగానే తగిన





# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

### ఆస్ట్రేలియా సంస్థ ఒరికా ప్రతినిధులతో మంత్రి శ్రీధర్‌బాబు భేటీ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ఆస్ట్రేలియా ప్రధాన కేంద్రంగా కార్యకలాపాలను నిర్వహిస్తున్న దిగ్గజ సంస్థ 'ఒరికా' ప్రతినిధులను మంత్రి శ్రీధర్‌బాబు కోరారు. ఆ దేశ పర్యటనలో భాగంగా బుధవారం మెల్‌బోర్న్‌లో పారిశ్రామిక పేలుడు పదార్థాల తయారీ, మైనింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తదితర రంగాల్లో అంతర్జాతీయ అగ్రగామిగా ఉన్న ఆ సంస్థ సీఈఓ, ఎండీ సంజీవ్ గాంధీ, ఇతర ప్రతినిధులతో ఆయన ప్రత్యేకంగా భేటీ అయ్యారు. తెలంగాణలో 'ఒరికా' ప్రస్తుత కార్యకలాపాలు, భవిష్యత్ విస్తరణ ప్రణాళికలపై ఈ సమావేశంలో చర్చించారు. 'ఇన్నోవేషన్, టెక్నాలజీ హబ్‌లను ఏర్పాటు చేసేందుకు అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు తెలంగాణ వైపు చూస్తున్నాయి. జీసీసీలు, పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్రం అత్యంత అనుకూలం. పారిశ్రామికాభి వృద్ధిని ప్రోత్సహించే ప్రగతిశీల విధానాలు, ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు, ఎకో సిస్టమ్, స్థిరమైన ప్రభుత్వం, సమర్థవంతమైన నాయకత్వం అందుబాటులో ఉంది' అని ఈ సందర్భంగా మంత్రి కంపెనీ ప్రతినిధులకు వివరించారు. ఇండిస్ట్రియల్ ఇన్నోవేషన్, సస్టైయినబిలిటీ, మాన్యుఫాక్చరింగ్, మైనింగ్ రంగాల్లో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కోసం తెలంగాణతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని ఆహ్వానించారు. 'పరిశ్రమల ఏర్పాటుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేక చొరవ, అమలు చేస్తున్న ప్రోత్సాహకర, ప్రగతిశీల విధానాలు అభినందనీయం. ప్రస్తుతం హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న జీసీసీలో డిజిటల్ ఇంజనీరింగ్, ఆటోమేషన్, అడ్వాన్స్‌డ్ అనలిటిక్స్ తదితర రంగాల్లో 600 మంది హై స్కిల్డ్ నిపుణులకు ఉద్యోగాలు కల్పించాం. రాబోయే రోజుల్లో ఈ సంఖ్య మరింత పెరుగుతుంది. తెలంగాణలో కార్యకలాపాల విస్తరణ, వివిధ రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నాం' అని ఒరికా సంస్థ సీఈఓ సంజీవ్ గాంధీ తెలిపారు. 'ఆస్ బయోటెక్ 2025 ఇంటర్నేషన్ కాన్ఫరెన్స్'లో కీలకోపన్యాసం చేసేందుకు మంత్రి శ్రీధర్‌బాబు ఆస్ట్రేలియాకు వెళ్లారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక

# తెలంగాణ రాజకీయాలకు నాడి పరీక్ష

- జూబ్లీహిల్స్ బై పోల్ ప్రజాతీర్పు సరికొత్త రాజకీయ పునరుద్ధరణకు నాంది
- జూబ్లీహిల్స్ కేవలం బైపోల్ ఎన్నిక కాదు..
- కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపికి రాజకీయాల గుండె మోత
- కాంగ్రెస్ పార్టీకి ఆక్సిజన్.., బిఆర్ఎస్ నాయకులకు లైఫ్ లైన్, బిజెపికి లైఫ్ సపోర్ట్
- ఎంఐఎం దేశంలో బిజెపికి బి టీమ్ తెలంగాణ లో ఏ పార్టీ అధికారంలో ఉంటే వారికి సైలెంట్ సౌండ్ ట్రాక్
- నియోజకవర్గ పరిధిలో ఉన్న 10 స్లామ్ రియాల ఓటర్లే నిర్ణయాత్మక శక్తి




టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి ఖాజా భాయి

హైదరాబాద్ మహానగరంలోని జూబ్లీహిల్స్ బై పోల్ రోజురోజుకు ఉత్కంఠ ఫలితంగా మారుతుంది. అంతేగాక రాష్ట్ర రాజకీయాలకు నాడి పరీక్ష కానున్నది. అంతేగాక భాగ్య నగర్ వాసులకు జూబ్లీహిల్స్ ముక్కోణపు ఎన్నిక నగరవాసుల మూడును మార్చేసే ఎన్నిక కావడమే గాక తెలంగాణ రాజకీయాలకు మినీ రిఫరెండంగా మారనున్నదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ నియోజకవర్గంలో ముఖ్యంగా హైదరాబాద్ సఫిస్టికేటెడ్ ఓటర్ లతో పాటు ముస్లిం మితవాద వోటర్లు, ఐటి ప్రొఫెషనల్స్, కార్పొరేట్ సర్కిల్‌కు చెందిన వారందరికీ బైపోల్ (ఉప ఎన్నిక) ప్రతి ష్టాత్మకంగా మారనున్నది. ముఖ్యంగా ఈ నియోజకవర్గ పరిధి లో కలిగి ఉన్న ప్రధాన స్లామ్ ఏరియాలైనా రహమత్ నగర్ స్లామ్, అంబేద్కర్ నగర్ స్లామ్, యాదగిరి నగర్ స్లామ్, శ్రీ రామ్ నగర్ స్లామ్, బ్రహ్మ శంకర్ స్లామ్, ఎర్రగడ్డ స్లామ్ వెం కటరెడ్డి స్లామ్ టోలిచౌకి స్లామ్ నేతాజీ నగర్ స్లామ్, ఆనంద్ నగర్ స్లామ్ లలో కలిగి ఉన్న 80 శాతం ఓటర్లు, అభ్యర్థి విజయానికి కీలకం కానున్నాయని పరిశీలకుల భావిస్తున్నారు.

ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గతంలో ఎంఐఎం మద్దతు రౌడీషీటర్‌గా గుర్తింపు పొందిన వ్యక్తి ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ప్రజా నాయకుడిగా ప్రజల ముందు కాంగ్రెస్ నినాదంతో పోతున్నాడు. జరగబోయే ఎన్నికల్లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నిక పునర్జీవం కోసం కొట్టుమిట్టాడుతుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం పై ఎదురవుతున్న విమర్శలకు జూబ్లీహిల్స్ విజయం ప్రజా ప్రభుత్వానికి ప్రతిష్టాత్మకంకా మారనున్నది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిస్తే రాష్ట్రంలో కాంగ్రెస్ భావజాలం గెలుపుగా రాష్ట్ర ప్రజలు భావించి విజయోత్సవాలను జరుపుకునే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

బిఆర్ఎస్ పార్టీ గత ఎన్నికల లో ఓటమి చవిచూసి అనంతరం అంతర్గతంగా రాజకీయ సంక్షోభంలో వాళ్లను అగ్ర నాయకత్వం ఎదుర్కొంటుంది. బిఆర్ఎస్ అభ్యర్థి ఎన్నిక ఆ పార్టీకి సర్వేవల్ పోరు కానున్నది. ముఖ్యంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆ నియోజకవర్గంలో ఉన్న ఓటు బ్యాంక్, సాను భూతితో అభ్యర్థి గెలుపు తో పార్టీకి సర్వైవల్ పోరుకానున్నది. బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు/ ఓటములు హైదరాబాద్ నగరంలో ఆ పార్టీకి పునాదులు పురుడు పోసుకోవడం జరుగుతుంది, ఒకవేళ ఓటమి పాలైతే ఆ పార్టీ పునాదులు పూర్తిగా కదిలిపోయే ప్రమాదం పొంచి ఉందని సేఫలాజిస్టులో అభిప్రాయపడుతున్నారు.

భారతీయ జనతా పార్టీ తమ అభ్యర్థి విజయం కోసం సామ దాన భేద దొండో పాయలను ఉపయోగిస్తుంది.

ఎంఐఎం పార్టీ దేశవ్యాప్తంగా బిజెపి బీ టింగా పేరు ప్రఖ్యాతులు పొందిన విషయం తెలిసిందే. అయితే తెలంగాణ రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ తో లోపాయికారి ఒప్పందం కలిగిన మైండ్ సెట్ సిగ్నల్ తో రాజకీయ క్రీడ ఆడుతుంది. తమ పాత సహచరుడు కాంగ్రెస్ పార్టీలో కలిసి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అభ్యర్థి కావడం తో, వారి వ్యూహం లో దొంగ వైఖరి కొట్టుమిట్టాడుతోంది. ఒకవేళ ఎంఐఎం పార్టీకి ఆ ఏరియాలో కలిగి ఉన్న ముస్లిం ఓటు బ్యాంక్ ఓటింగ్ పై ఆధారపడింది. భారతీయ జనతా పార్టీ అడ్వాన్స్మెంట్ను ఆపి, కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు పలకమని తమ ఓటర్లకు ఆదేశిస్తే కాంగ్రెస్ పూర్తి పునరాగమన మౌతుంది. అయితే ఈ పోరులో ఏమేం పార్టీ వేసే బాధ్యత సైలెంట్ గా సైట్ ట్రాక్ లోకి మారితే ఎంఐఎం పాచిక సైలెంట్ గా సౌండ్ ట్రాక్ గా మారితే బిఆర్ఎస్ పార్టీకి లాభం చేకూర్చే అవకాశాలు ఉన్నాయని పరిశీలకు భావిస్తు న్నారు. అంతేగాక ఏమేం పార్టీ ఓట్ల చీరకుండా జాగ్రత్త పడితే, బిఆర్ఎస్ తమ ఓట్ల శాతం పెంచుకున్నది. అంతేగాక బైబుల్ ఏరియాలో హిందూ మిడిల్ క్లాస్, మార్వాడి, గుజరాతి కమ్యూనిటీ, కార్పొరేట్ సర్కిల్ మద్దతు పొందేందుకు ప్రయత్నాలు జరుగుతున్నది. నేరుగా హైదరాబాద్‌కు ప్రభావం చూపే అవకాశం మెండుగా ఉందని తెలుపుతున్నారు. ఈ గెలుపుతో జిహెచ్ఎంసి సర్కిల్లో హిందూత్వంతో పోటీ పడడం డెవలప్మెంట్ బ్రాండ్ గా ఎంఐఎం మారన్నది. సోషల్, మీడియా, సినిమా, బిజినెస్, ఎన్జీవోలు, సోషల్ మీడియా పలుకుబడి కలిగిన వీరందరూ ఈ ప్రాంతంలో ఉండే ధనవంతులు. తెలంగాణ రాజకీయాలకు మినీ రిఫరెండంగా భావించే జూబ్లీహిల్స్ బై పోల్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోపాటు, కేటీఆర్, హరీష్ రావు, బండి సంజయ్ ల ఎన్నికల వ్యూహాలకు ప్రతీకగా నిలవబోనున్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అంతేగాక 42 శాతం బీసీ రిజర్వేషన్ల పై సుప్రీంకోర్టు, హైకోర్టుల తీర్పుల ప్రభావం ఏమైనా చూపనున్నదా వేసి చూడాల్సిందే?

# రవాణా వ్యవస్థలో పారదర్శకత కోసమే చెక్ పోస్టుల బంద్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రవాణా వ్యవస్థలో ఆధునికత, పారదర్శకతను తీసుకురావడమే ప్రధాన ఉద్దేశమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఖైరతాబాద్ రవాణా శాఖ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం వాహన్ అమలు కొనసాగిస్తోందని, త్వరలోనే సారథి సిస్టమ్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. రవాణా శాఖలో కృత్రిమ మేధ (AI) టెక్నాలజీని వినియోగిస్తూ పారదర్శక వ్యవస్థను నెలకొల్పుతున్నామని చెప్పారు. కార్యాలయాల్లో రెగ్యులర్‌గా వచ్చే దరఖాస్తుదారుల వివరాలు స్వయంచాలకంగా రికార్డ్ అవుతూ, హెడ్ ఆఫీస్‌కు అలర్ట్‌లు పంపే విధంగా సిస్టమ్ అమలు చేస్తున్నామన్నారు. అదే సమయంలో వాహనాలకు సంబంధించిన రికార్డులు, టాక్స్, ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ వంటి అంశాలను ఆన్లైన్ ద్వారా పర్యవేక్షించే చర్యలు తీసుకున్నామని వివరించారు. గత 10 సంవత్సరాల్లో రవాణా శాఖలో అవినీతి మూలాల్లా ఏర్పడిందని విమర్శించిన మంత్రి, ఇప్పుడు పారదర్శక వ్యవస్థను తీసుకువస్తున్నామని తెలిపారు. బ్రోకర్ వ్యవస్థను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని, రాష్ట్రవ్యాప్తంగా 63 కేంద్రాల్లో కెమెరాల ద్వారా పర్యవేక్షణ జరుగుతోందని చెప్పారు. 112 మంది AMVI లను నియమించి వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. పోలీస్, ఆర్టీసీతో పాటు ఇతర శాఖల్లో ఉన్న పాత వాహనాలను స్క్రాప్‌కి పంపించాలని ఆదేశించామని వివరించారు.



# నేడు రాష్ట్ర క్యాబినెట్

### బీసీ రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయం

### ఎస్ఎల్‌బీసీ, కాళేశ్వరం పునరుద్ధరణపై సమాలోచనలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్ర మంత్రి వర్గం గురువారం భేటీ కానుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన హైదరాబాద్‌లోని బీఆర్.అంబేద్కర్ సచివాలయంలో మధ్యాహ్నం 3 గంటలకు జరిగే ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. బీసీ రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికలపైనే ప్రధానంగా చర్చ జరగనుంది. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు, సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ప్రభుత్వం న్యాయ నిపుణుల కమిటీ వేసింది. న్యాయ నిపుణుల నివేదిక ప్రభుత్వానికి చేరింది. దీనిపై చర్చించి బీసీ రిజర్వేషన్లపై తీసుకోవాల్సిన తదుపరి చర్యలపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనుంది. అలాగే ప్రభుత్వం ఇటీవల తీసుకున్న ఇద్దరు పిల్లల నిబంధనను రద్దు చేసే ఆర్డినెన్స్‌కు మంత్రివర్గం ఆమోదం తెలపనుంది. ఎస్ఎల్‌బీసీ, కాళేశ్వరం పునరుద్ధరణ, తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ల నిర్మాణం సహా పలు ప్రాజెక్టులపై మంత్రివర్గం చర్చించనుంది. అలాగే ఎస్ఆర్ఎస్పీ రెండో దశకు రామిరెడ్డి దామోదర్‌రెడ్డి పేరుకు ఆమోదం తెలిపే అవకాశం ఉంది. రైతు భరోసాపై క్యాబినెట్ చర్చించనుంది. వీటితో పాటు మరిన్ని అంశాలు మంత్రి వర్గ సమావేశంలో చర్చకు రానున్నట్టు సమాచారం.

TIMES OF VARTHA (22-10-2025)_times of varha main (13-2).qxd 10/23/2025 7:08 AM Page 2



## అయ్యప్ప స్వాముల అన్నదాన సమారాధన

**పాల్గొన్న జనసేన నాయకులుప్రేమ్ కుమార్**

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**



కూకట్ పల్లి నియోజకవర్గం కేపీహెచ్ బి కాలనీ 2వ రోడ్ లో గల శ్రీశ్రీశ్రీ షిర్డి సాయిబాబా దేవాలయం వారి ఆధ్వర్యంలో శ్రీ సాయి మణికంఠ భక్త సమాజం వారు నిర్వహించిన మొదటి రోజు అయ్యప్ప స్వాముల అన్న సమారాధన కార్యక్రమమునకు నిర్వాహకులు యల్ . రాజ, యల్. నాగేశ్వర్రావు, ఆహ్వానం మెరకు కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ అయ్యప్పస్వామికి జరిగిన ప్రతేక పూజలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ అన్ని దానాలలో గొప్పది "అన్నదానం " అత్యున్నతమైన దానం. భక్తి, సేవ, సమర్పణ ం ఈ మూడు మనిషిని దైవత్వం వైపు నడిపి స్తాయి. అయ్యప్ప స్వామి కృపతో అందరికీ శాంతి, సౌఖ్యం కలగాలని కోరుకుంటున్నాను." అని తెలిపి స్వాములతో కలిసి అన్న ప్రసాదాలు స్వీకరించారు . అనంతరం నిర్వహకులు ప్రేమకుమార్ ని శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, కలిగినీడి ప్రసాద్, దాసరి వెంకట్, పోలేబోయిన శ్రీనివాస్, వెంకట్ , మండల రమేష్, పులగం సుబ్బు, తదితరులు పాల్గొన్నారు.

## అటానమస్ కాలేజీల ఆగడాలను అరికట్టాలి

**జేఎన్‌టియూ విద్యార్థి సంఘాల నాయకులు..**



**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**

జేఎన్‌టియూ హైదరాబాద్ యూనివర్సిటీ పరిధిలోని అటానమస్ కాలేజీల ఆగడాలు మిరిపోతున్నాయి, ఏసీఈ ఇంజనీరింగ్ కళాశాలో బి.టెక్ 4వ. సంవత్సరంలో 120 మంది గాను సుమారు 70 మందికి గ్రేస్ మార్కులు, పేరిట డబ్బులు వసూలు చేసి అందరిని పాస్ చేయడం జరిగింది. కావునా ఏసీఈ ఇంజనీరింగ్ కాలేజీ, యూజీసి అటానమస్ స్టేటస్ రద్దు కోసం యుజిసి కి లేటర్ రాయాలి, జెఎన్ టి యూ యూనివర్సిటీ అధికారులు అఫిలియేషన్ రద్దు చేయాలి, కాలేజీ 1,2,3 సంవత్సరాల విద్యార్థుల సమాధాన పత్రాలు, యూనివర్సిటీ పరీక్షల విభాగం వారు ఒక ఉన్నత స్థాయి కమిటీని నియమించి ఆ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సెమిస్టర్ సమాధాన పత్రాలు మూల్యాంకనం చేసి అందులో దాగి ఉన్నటువంటి నిజానికి నిగ్గు తెల్చాలని విద్యార్థి సంఘాల తరపున కోరుతున్నాం, ఒక్క ఏసీఈ కాలేజీలోనే దందా జోరుగా ఉంటే సుమారు 90 పైచిలుకు అటానమస్ ఇంజనీరింగ్ కాలేజీలు ఉన్న, జేఎన్ టి యూ అఫిలియేట్ కింద ఉన్నటువంటి ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలు ఎన్ని దందాలు చేస్తున్నాయి. యూనివర్సిటీ పరీక్షల విభాగము యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ ఎంతో పకడ్బందీగా ఎప్పటికప్పుడు రివ్యూ చేస్తూ దాన్ని సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నా గానీ వాళ్ళ కళ్ళు కప్పి ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలు చేస్తున్నటు వంటి ఘరానా మోసాలను అడ్డుకోవాలని తెలియజేస్తున్నాము. అలాగే ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల, ఈ పాస్ చేసే దందాను అడ్డుకోవడానికి యూనివర్సిటీ, రాష్ట్ర ప్రభుత్వము రెండూ కలిసి ఒక పకడ్బందీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని మేము డిమాండ్ చేస్తా ఉన్నాము ముందుగా ఏసీఈ ఇంజనీరింగ్ కాలేజీ యొక్క అఫిలియేషన్ రద్దు చేయాలి, యూజీసీ అటానమస్ ను రద్దు చేయాలని, అఫిలియేట్ యూనివర్సిటీగా యుజిసికి రికమండేషన్స్ పంపించాలి. ఇటువంటి నీచమైన, హేయమైన చర్యకు పాల్పడుతున్న గోపాలకృష్ణమూర్తి పైన క్రిమినల్ చర్యలకు తీసుకునేలా చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేస్తున్నాము. యూనివర్సిటీ వారు దీన్ని చాలా లోతైన విశ్లేషణ చేసి విచారణ చేసి ఇంకో సారి ఏ కళాశాల యాజమాన్యాలు ఇటువంటి దందాలు చేయకుండా కట్టు దిట్ట మైనటువంటి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో జేఎన్ టి యూ విద్యార్థి సంఘాల నాయకులు అంబటి విశ్వజ్ఞతేజ, జవ్వాజి దిలీప్, ఎరవెల్లి జగన్, భాను ప్రకాష్ నాయక్, తేజ, శ్రవణ్,సుజయ్, రంజిత్, శ్రీను, నిహాన్, రాజ్ కుమార్,శ్రీనికేతన్, ఆనంద్, ధనుంజయ్, రామ్, ఆదిత్య, తదితరులున్నారు.

## మహాదేవ్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా పోలీసుల అమరవీరుల దినోత్సవం

**విధి నిర్వహణలో పోలీసుల త్యాగాలు మరువలేనివి : వేముల రాకేష్**



**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**

బషీరాబాద్ పోలీస్ స్టేషన్లో, పోలీస్ అమావీరుల దినోత్సవంలో పాల్గొన్న సీఐ నాయక్, ఎస్సై శ్రీనివాస్ , ఏఎస్సై శ్రీనివాస్ రెడ్డి, రిటైర్డ్ ఎస్ఐ నారాయణ కొంపల్లిలో మహదేవ్ సేవర్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో అమరవీరులకు కొవ్వొత్తుల ర్యాలీ చేసి ఈ మధ్య కాలంలో విధి నిర్వహణలో హత్యకు గురైన సిసి ఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కి నివాళులు అర్పించారు. అనంతరం ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ పోలీసులను గౌరవించే విధంగా మహాదేవ్ సేవ ట్రస్ట్ వారు ఈ కార్యక్రమం నిర్వహించినందుకు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని కోరడం జరిగింది. ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ ప్రజలు పోలీసులను గౌరవించాలని ప్రజాసేవకై వాళ్ళు చేసే సేవను మనం గుర్తించాలని తెలియజేయడం జరిగింది తథానంతరం ట్రస్టు సభ్యులు పోలీసు అధికారులను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేయడం జరిగింది. ఈ సేవలో మేము సైతం ముందున్నామంటూ తమ వంతు సహాయ సహకారాలు అందించిన నందక హాస్పిటల్, వాసుదేవ్ కో ఆపరేటివ్ సొసైటీ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాదేవ్ సేవా ట్రస్టు సభ్యులు వేముల రాకేష్ , ఈ రవికాంత్ రెడ్డి , హరి కున్నత్ , ప్రదీప్ రెడ్డి , మాధవరావు, కరణ్, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే నెలలో రామచంద్రాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వజ్రోత్సవాలు

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**టైమ్స్ ఆఫ్ వార్త - పటాన్‌చెరు**

రామచంద్రాపురం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్థాపించి 75 సంవత్సరాలు పూర్తికానున్న సందర్భంగా వచ్చే నెలలో వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన స్థానిక కార్పొరేటర్ పుష్ప నాగేశ్, మండల విద్యాధికారి పి.పి. రాథోడ్‌తో కలిసి పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దశాబ్దాల చరిత్ర గల రామచంద్రాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న అనేక మంది విద్యార్థులు నేడు వివిధ రంగాల్లో ఉన్నత స్థాయిలో సేవలందిస్తున్నారు. నవంబర్ నెలలో పాఠశాల స్థాపించి 75 సంవత్సరాలు పూర్తికానున్న సందర్భంగా వజ్రోత్సవాల పేరుతో పూర్వ విద్యార్థుల సమావేశం, సాంస్కృతిక కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించనున్నాం" అని తెలిపారు. పాఠశాల ఆవరణలో పచ్చదనం పెంచాలని, వృక్షాలు నాటేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని జీహెచ్ఎంసీ ఉద్యాన విభాగాధికారులను సూచించారు. విద్యార్థులకు శుద్ధమైన తాగునీరు అందేందుకు ఏర్పాటు చేసిన నీటిశుద్ధి యంత్రాన్ని ఆధునీకరించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం పెరిగిందని, తల్లిదండ్రులు ఇప్పుడు ప్రభుత్వ విద్యా సంస్థలపైన విశ్వాసం పెంచుకుంటున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. "పటాన్‌చెరు నియోజకవర్గాన్ని విద్యా కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం. ప్రతి పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలోలిలి స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి



**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

జిల్లాలో నవంబర్ 1 నుండి పత్తి కొనుగోలు చేపట్టనున్నందున రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, మంచిర్యాల మార్కెటింగ్ అధికారి షహబుద్దీన్, ముఖ్య ప్రణాళిక అధికారి సత్యం లతో కలిసి సిసిఐ అధికారులు, జిన్నింగ్ మిల్లుల నిర్వహకులతో పత్తి కొనుగోలు అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం సిసిఐ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి కనీస మద్దతు ధర చెల్లించి, పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు దళారులకు పత్తిని విక్రయించి మోసపోకుండా కొనుగోలు కేంద్రాలలో విక్రయించి కనీస మద్దతు ధరతో లబ్ధి పొందాలని తెలిపారు. 2025- 26 సంవత్సరంలో కనీస మద్దతు ధర క్రింద సిసిఐ కు పత్తి విక్రయించేందుకు ప్రభుత్వం ప్రారంభించిన కపాస్ కిసాన్ యాప్ లో రైతులు తమ వివరాలు నమోదు చేసుకుని, పత్తి విక్రయానికి స్లాట్ బుక్ చేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. నిబంధనల ప్రకారం పత్తిలో తేమ 12 శాతం కంటే తక్కువగా ఉండాలని, నాణ్యతలేని, రంగు మారిన, వర్షానికి తడిసిన పత్తిని కొనుగోలు చేయడం జరగదని, రైతులు విక్రయించేందుకు విడి పత్తిని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. ఆధార్ ప్రామాణికరణ జరిగిన తరువాతనే పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతులు తమ ఆధార్ కార్డులో వేలిముద్ర, కంటి స్కాన్, మొబైల్ నెంబర్ అనుసంధానం నవీకరణ చేసుకోవాలని తెలిపారు. ఆధార్ నంబర్ కు అనుసంధానం చేయబడిన బ్యాంకు ఖాతాలో మాత్రమే చెల్లింపులు జరుగుతాయని, ఆధార్ కార్డులో ఫోటో కలిగి ఉన్న రైతు మాత్రమే తక్పట్టిలో ఫోటో దిగాలని తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్రాప్ బుకింగ్ డేటా ప్రకారం ధ్రువీకరణ చేయాలని, పత్తిలో తేమ శాతం, కనీస మద్దతు ధర, నిబంధనలు తెలిసేలా గ్రామాలలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుండి పత్తి జిల్లాలోకి రాకుండా సరిహద్దుల వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా సిసిఐ కేంద్రాలలో పత్తిని విక్రయించి మద్దతు ధర పొందాలని, దళారులు కొనుగోలు చేసిన పత్తిని కొనుగోలు కేంద్రాలలోకి అనుమతించకూడదని తెలిపారు. రెవెన్యూ అధికారి, మండల వ్యవసాయ అధికారి, పోలీస్ అధికారులతో కూడిన కమిటీ ఏర్పాటు చేసి కొనుగోలు ప్రక్రియపై పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల త్యాగం స్ఫూర్తిదాయకం

**బాలానగర్ పోలీస్ 'ఓపెన్‌హౌస్' కు విద్యార్థుల నుంచి విశేష స్పందన..**

**సీఐ నర్సింహా రాజు**

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**




పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన 'ఓపెన్‌హౌస్' కార్యక్రమం విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పోలీసుల విధి నిర్వహణలో ఉపయోగించే ఆయుధాలు, ఇతర పరికరాలను పరిశీలించడంతో పాటు సైబర్ నేరాలపై అవగాహన పొందారు.పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, విధి నిర్వహణలో వారు ఉపయోగించే ఆయుధాలు, పరికరాల గురించి విద్యార్థులు తెలుసుకోవడం ఎంతో అవసరమని బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ (ఐపీఎస్), ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఇటీవల నిజామాబాద్‌లో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కానిస్టేబుల్ ప్రమోద్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఓపెన్ హౌస్‌లో భాగంగా డీసీపీ సురేష్ కుమార్ స్వయంగా విద్యార్థులకు పెరుగుతున్న సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. శిబిరంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల ఆయుధాలను పరిశీలించడంతో పాటు, వాటిని ఏ విధంగా ఏ సందర్భంలో పోలీసులు వినియోగిస్తారో వివరించి అవగాహన కల్పించారు. విద్యార్థులు ఎంతో ఆసక్తిగా ఆయుధాల గురించి తెలుసుకుని, తమ సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు.పోలీసుల విధి నిర్వహణలో కష్టాన్ని, శ్రమను అర్థం చేసుకుని వారి నుంచి స్ఫూర్తిని పొందాలని డీసీపీ సురేష్ కుమార్ విద్యార్థులకు సూచించారు. సమాజ భద్రత, దేశ రక్షణకు అమరులైన పోలీసుల త్యాగాలను వారోత్సవాల్లో భాగంగా స్మరించుకోవాలన్నారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ, బ్రైట్ కాన్సెప్ట్, హెచ్ఏఎల్ సెకండరీ, నావజ్యోతి, సదశివా, శ్రీ సాయి విద్యానికేతన్, విజన్ మోడల్ హై స్కూల్, సెయింట్ ఇజాక్ అడ్వంట్ స్కూల్ విద్యార్థులు సుమారు 1000 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. పోలీస్ శాఖకు సంబంధించిన వివిధ రకాల ఆధునిక ఆయుధాలు, ఆయుధ పరికరములు, కమ్యూనికేషన్ పరికరములు, వాటి పనితీరుకు సంబంధించిన వివరాలను విద్యార్థులకు వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు హాజీ మియా, సరితా రెడ్డి, వినోద్ కుమార్, ఏఎస్ఐ హనుమయ్య, ఐటీ సెల్, క్లూస్ టీం, ట్రాఫిక్, సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## గోపాల్ నగర్ యుఎల్సీ ప్లాట్స్ యజమానులకు న్యాయం చేయాలి

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ను కలసి వినతి..**

**యు ఎల్ సి ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ గోపాల్ నగర్**

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**



ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ని కలిసిన సందర్భంగా మా ఇళ్లను మేమే కట్టుకొనే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి మీ అందరికీ సహకరిస్తాను, అని ఎవరి బెదిరింపులకు లొంగకుండా తక్కువ పర్సంటేజీకి మీ ప్లాట్స్ ను అగ్రిమెంట్ చేసుకుని మోసపోకుండా మీ ఇళ్లను మీరే కట్టుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. మాకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.యు ఎల్ సి ప్లాట్ యజమానులు, ఈ విషయాలను వినతిపత్రం ద్వారా ఎమ్మెల్యే కి తెలియచేసారు. కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ గోపాల్ నగర్ కాలనీ వాసులం, గోపాల్ నగర్ కాలనీ పరిధిలో సుమారు పది ఎకరాల భూమిని అప్పటి ప్రభుత్వం అర్బన్ ల్యాండ్ సీలింగ్ (యు ఎల్ సీ) కింద డిక్లేర్ చేసి అందులోని ప్లాట్లను ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ నిర్మాణాలను అడ్డుకుంది. దీంతో దాదాపు ఇరవై ఏళ్లుగా కోర్ట్ కేసుల తరువాత హై కోర్టు ప్రభుత్వ యు ఎల్ సి నోటిఫికేషన్ ఉత్తర్వులను రద్దు చేసి ప్లాట్ యజమానులకు అనుకూలంగా ఉత్తర్వులను జారీచేసింది. అయితే ఇంకా ప్రభుత్వ పరంగా మాకు ఎలాంటి అనుమతులు రాలేదు. కనీసం రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ను కూడా పునరుద్ధరించలేదు. అయితే ఇదే అదనుగా భావించిన కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, పొలిటికల్ లీడర్లు, కొంతమంది దళారులు, మా ప్లాట్ల యజమానులను ప్రలోభ పెడుతూ గ్రేటర్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ కంపెనీ పేరుతో యు ఎల్ సి సంబంధిత సమస్యలను తామే పరిష్కరిస్తామని తమకు డెవలప్మెంట్ అగ్రిమెంట్లు చేయాలని ఒత్తిడి తీసుకువచ్చి ఇప్పటికే కొందరి వద్ద అగ్రిమెంట్లు కూడా చేసుకున్నారు. తక్కువ పర్సంటేజ్ ఇస్తూ ప్రభుత్వ పరంగా చాలా సమస్యలు ఉన్నాయి. అవన్నీ మేమే చూసుకుంటాము అంటూ నమ్మిస్తూ అగ్రిమెంట్లను చేసుకుంటున్నారు. దాదాపు ఇరవై ఏళ్ల సుధీర్ఘ పోరాటం తరువాత మళ్లీ మా ఇళ్ల స్థలాలను వేరే వ్యక్తులకు అప్పగించడం ఇష్టం లేక మా స్థలంలో మేమే ఇళ్లను నిర్మించుకోవాలనే ఉద్దేశంతో ఉన్న మేమందరం మీ సహకారాన్ని కోరుకుంటున్నాం. మా ఇళ్ల స్థలాల్లో ప్రభుత్వ పరంగా సమస్యలు లేకుండా చూసి మాకు ఇంటి నిర్మాణ అనుమతులు , రిజిస్ట్రేషన్ల పరంగా సమస్యలు లేకుండా చూడగలరని కోరుతున్నాము. ఎమ్మెల్యే ని కలిసిన వారిలో ప్లాట్ ఓనర్స్ మురళి , వెంకటరెడ్డి, రవి వర్మ, హనుమంతరావు, అనిల్, వెంకటేశ్, గోపాల్ నగర్ రెసిడెంట్స్ అసోసియేషన్ సభ్యులు ధర్మారావు, సూరిబాబు, దొరబాబు, సురేష్ వర్మ, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# యాసంగి సన్నధాన్యం బోనస్ డబ్బులు చెల్లించాలి

**టైమ్స్ అఫ్ వార్త – ములుగు**



ములుగు జిల్లాలోని యాసంగి సన్నధాన్యం 2025 బోనస్ డబ్బులు చెల్లించాలని. తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు. సీతక్క పిఏ బి భాస్కర్ కి ములుగు క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజాద్ పాషా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ములుగు జిల్లాలోని సన్నధాన్యం బోనస్ డబ్బులు 2005 సంవత్సరం. సుమారు 63000 క్వింటాల డబ్బులు గత ఐదు నెలలుగా రైతులకు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. రైతులు ఆయా సంఘాల ఆధ్వర్యంలో ములుగు జిల్లా కలెక్టర్ కి సివిల్ సప్లై అధికారులకు వినతి పత్రాలు ఇచ్చి. నెలలు గడుస్తున్నా ప్రభుత్వంలో స్పందన లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ మీటింగ్లో చర్చించి రైతులకు సంవత్సరం యాసంగి బోనస్ డబ్బులు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వము మంత్రి సీతక్క ద్వారా విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. రైతులకు సకాలంలో బోనస్ డబ్బులు రాక పెట్టుబడికి వడ్డీ వ్యాపారుల మీద ఆధారపడి అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కావున సన్నధాన్యం యాసంగి బోనస్ డబ్బులు మరియు రెండు లక్షల రుణమాఫీ పూర్తిగా చేయాలని ప్రభుత్వము ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది. ఈ వినతి పత్రం కార్యక్రమంలో తెలం గాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు కంది జీవన్ రెడ్డి, బానోతు నారాయణ సింగ్, మంకిడి కృష్ణయ్య, దొంతి మల్లారెడ్డి, రజనీకర్ రెడ్డి, కుమ్మరి బుచ్చక్క, రేడియా నాయక్, వనం సాంబయ్య, భూక్యాపురం సింగ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి**



మెదక్ మండల పరిధిలోని పేరూర్ గ్రామానికి చెందిన చింతకింది. అంజమ్మ మృతి చెందగా ఆమె అంతక్రియలు మంగళవారం గ్రామ శివారులో మంజీరా నది ఒడ్డున వైకుంఠ దామంలో నిర్వహించారు. అనంతరం కులస్తులు అందరూ కలిసి మంజీరా నదిలో స్నానానికి వెళ్లగా చింతకింది శ్రీకృష్ణ కాలుజారి నీటిలో మునిగిపోయాడు,అతడిని కాపాడడానికి చింతకింది.బీరయ్య మంజీరా నదిలోకి దిగాడు. అతను కూడా నీటిలో మునిగి ఇద్దరు గల్లంతయ్యి మృతి చెందారు.ఈ విషయం నాయకుల ద్వారా తెలుసుకున్న మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి బుధవారం మెదక్ జిల్లా ఆసుపత్రికి చేరుకొని మార్చరీలో ఉన్న మృతదేహాలను పరిశీలించారు. అనంతరం ఇరు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చి మనో ధైర్యాన్ని తెలిపారు.రెండు కుటుంబాలకు రూ 5000/- చొప్పున రూ.10000/- ఆర్థిక సహాయం అందజేశారు. అంత క్రియలకు హాజరై స్నానాలు చేస్తుండగా ఈ సంఘటన జరగడం చాలా బాధాకర మన్నారు.వీరి వెంట మండల పార్టీ అధ్యక్షులు ఏం అంజ గౌడ్, నాయకులు జయరాం రెడ్డి, కిష్టయ్య, రాము, యాద గౌడ్, యాదగిరి, శ్రీధర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## తెలంగాణ భవన్‌లో ఘనంగా కొమురం భీమ్ జయంతి వేడుకలు

**నివాళులు అర్పించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, భూక్యా జాన్సన్ నాయక్**

**టైమ్స్ ఆఫ్ వార్త – ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి**



“జల్–జంగల్–జమీన్” నినాదంతో గిరిజన హక్కుల కోసం పోరాడిన తన ప్రాణాలను అర్పించిన మహోన్నత వీరుడు కొమురం భీమ్ జయంతి వేడుకలు బుధవారం హైదరాబాదు తెలంగాణ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ స్పీకర్ మధుసూదన్ చారి, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, బీఆర్ఎవిఎస్ పార్టీ ఖానాపూర్ నియోజక వర్గ ఇంచార్జి భూక్యా జాన్సన్ నాయక్, మాజీ ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులతో కలిసి తెలంగాణ భవన్ లో కొమురం భీమ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అస్తిత్వ పోరాటాలకు కొమురం భీమ్ ప్రతీక అని బీఆర్ఎస్ హయాంలో, కేసీఆర్ నేతృత్వంలో కుమ్రం భీమ్ ఇచ్చిన జల్, జంగల్, జమీన్ నినాదమే స్ఫూర్తిగా పాలన అందించారని , భీమ్ ఆశయ సాధన దిశగా కెసిఆర్ ప్రభుత్వం పయనించిందని అన్నారు. ఎస్టీ గురుకులాలు, కాలేజీల సంఖ్య పెంచడం, అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ అందించడం, సీఎంఎస్టీఈఐ స్కీం ద్వారా గిరిజన బిడ్డలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడం జరిగిందని అన్నారు. కుమ్రం భీమ్ స్ఫూర్తిగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని కేసీఆర్ హయాంలో ఆసిఫాబాద్ జిల్లాకు కుమ్రం భీమ్ పేరు పెట్టారని జోడేఘాట్‌లో సుందరమైన స్మృతి వనాన్ని ఏర్పాటు చేశారని హైదరాబాద్ మహానగరంలో కుమ్రం భీమ్ పేరిట ఆదివాసీ భవనాన్ని నిర్మించిన ఘనత కేసీఆర్ దని గుర్తు చేశారు.

## తెలంగాణ విద్యారంగానికి కొత్త దిశ.. చిన్నారుల వ్యక్తిత్వ వికాసమే లక్ష్యం

**నర్సరీ నుండి నాలుగో తరగతి వరకు ప్రత్యేక పాఠశాలల ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధం**

**మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రేఖా బోయపల్లి**

**టైమ్స్ ఆఫ్ వార్త – సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)**



తెలంగాణ ప్రభుత్వం విద్యా రంగాన్ని పునర్నిర్మించాలనే స్ఫూర్తితో ముందుకు సాగడం రాష్ట్రానికి శుభ పరిణామమని మహిళా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రేఖా బోయపల్లి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విద్యాశాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు విద్యారంగానికి కొత్త దిశను చూపుతున్నాయని ఆమె అభిప్రాయపడ్డారు. నర్సరీ నుండి నాలుగో తరగతి వరకు ప్రత్యేక ప్రభుత్వ పాఠశాలలను వచ్చే విద్యా సంవత్సరం నుంచే ప్రారంభించాలన్న సీఎం ఆలోచన ప్రాథమిక విద్యా బలోపేతానికి సంకేతమని తెలిపారు. చిన్నారులలో విద్య పట్ల ఆసక్తి పెంపొందించేందుకు, వారిలో మానసిక, శారీరక, మానవతా విలువలను అభివృద్ధి చేయడానికి చిన్న వయసు నుంచే నాణ్యమైన విద్య అందించాల్సిన అవసరం ఉందని ఆమె సూచించారు. “విద్యార్థులకు పాలు, అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించే ప్రణాళికలు పిల్లల ఆరోగ్యాన్ని కాపాడడమే కాకుండా, పాఠశాల హాజరు శాతం పెరగడానికీ తోడ్పడతాయి. ఆకలి తీర్చడం కూడా విద్యలో భాగమే. ఈ నిజాన్ని సీఎం రేవంత్ రెడ్డి అర్థం చేసుకుని ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేయడం సామాజిక బాధ్యత కలిగిన నాయకత్వానికి నిదర్శనం,” అని రేఖా బోయపల్లి ప్రశంసించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆధునిక బోధనా పద్ధతులు, సాంకేతిక వినియోగం, ఉపాధ్యాయుల నియామకాలపై ప్రభుత్వం దృష్టి పెట్టడం సంతోషకరమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యత పెరిగితేనే సమాజంలో సమాన అవకాశాలు సాధ్యమవుతాయని, పేద పిల్లలకు ప్రైవేట్ పాఠశాల స్థాయి విద్య అందించడం ద్వారా సామాజిక న్యాయానికి ప్రభుత్వం కొత్త పునాదులు వేస్తోందని తెలిపారు. “ఇది కేవలం విద్యా సంస్కరణ కాదు ం సామాజిక మార్పు కోసం ప్రారంభమైన ఉద్యమం. తెలంగాణ భవిష్యత్తు ఈ చిన్నారుల చేతుల్లో ఉందని గుర్తించిన ముఖ్యమంత్రి చూపుతున్న దూరదృష్టి ప్రతి తల్లిదండ్రికి ఆశను నింపుతోంది,” అని రేఖా బోయపల్లి అన్నారు. నర్సరీ నుండి నాలుగో తరగతి వరకు సమగ్ర పద్ధతిలో బోధన, పోషకాహార సదుపాయాలు, ఆటలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు ఉంటే పిల్లల వ్యక్తిగత వికాసం సుస్థిరంగా ఉంటుందని ఆమె నమ్మకం వ్యక్తం చేశారు. “ప్రభుత్వం చేస్తున్న ఈ కృషి సమాజం నుంచి లభిస్తున్న ఆదరణతో కలసి ఒక కొత్త తెలంగాణ విద్యా అధ్యాయానికి శ్రీకారం చుడుతుందని, దేశమంతటా ఆదర్శంగా నిలవాలని మనసారా కోరుకుంటున్నాం,” అని ఆమె పేర్కొన్నారు.

# కోతుల, కుక్కల బెడదను నివారించాలి!

**సిపిఐ(ఎం) మండల నాయకులు కందాల రమేష్**

**టైమ్స్ ఆఫ్ వార్త – మరిపెడ**



మరిపెడ మండలంలో 48 గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీ పరిధిలో 15 వార్డులలో కోతుల కుక్కల బెడద విపరీతంగా పెరిగిందని వాటిని నివారించాలని సిపిఐ(ఎం) మరిపెడ మండల నాయకులు కందాల రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కోతుల వల్ల అనేక గ్రామాలలో రైతులు పంటలు వేసుకునే పరిస్థితులు కోల్పోతున్నారని పొట్టకు వచ్చిన వరి పొలాన్ని సైతం పీకేస్తూ పొట్ట పలుగదీస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నపిల్లలు మహిళలు వృద్ధులు ఒంటరిగా వెళ్లాలంటే గ్రామాలలో పట్టణాలలో కోతులతో ప్రాణ భయం ఉంటుందని పేర్కొన్నారు. చాలామంది పిల్లల పైన దాడులు చేసి ఇండ్లపై ఆహార పదార్థాలను ఎత్తుకెళ్తున్నాయని తెలిపారు. వాటి వల్ల రానున్న రోజుల్లో మానవాళికి పెను ప్రమాదం పొంచి ఉందన్నారు. ఒంటరిగా వస్తున్న పిల్లలపైన కుక్కలు దాడి చేస్తూ రక్తం కళ్ళజోస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ పరిపాలన వ్యవస్థ రోజురోజుకు దిగజారి పోవడంతో గ్రామాలలో జరుగుతున్న పరిణామాలకు ఎవరు బాధ్యత వహించాలని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం స్పందించి వెంటనే వాటి నివారణకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనియెడల రైతులు ప్రజలను సమీకరించి గ్రామ గ్రామాన ఆందోళన పోరాటాలు చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## రైతులు దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి**



మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లా వ్యాప్తంగా 498 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో దాదాపు 100 కేంద్రాల్లో దాన్యం రావడం మొదలైంది అన్నారు. కేంద్రాల దగ్గర రైతులు ధాన్యాన్ని ఆరబెడుతున్నారని అందులో మాయిచ్చరైన ధాన్యానికి టోకెన్ అందిస్తున్నామని తెలిపారు. టోకెన్ అందించడంతోపాటు మిల్లులకు కూడా ట్యాగింగ్ ఇచ్చేస్తున్నామన్నారు. ధాన్యం సరఫరాకు వాహనాలన్నీ సిద్ధంగా ఉన్నాయని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు బిల్లులు త్వరగా చెల్లించేందుకు కూడా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. రామాయంపేట మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రవాణా అవుతుందని తెలిపారు.రైతులు దళారులను నమ్మి రైతులు మోస పోవద్దని,ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్ లోనే ధాన్యాన్ని విక్రయించాలని వెల్లడించారు.

## పరిశుభ్రత పై నగరం పాఠశాల మండలంలో మొదటి స్థానం

**టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి**

స్వచ్ఛత పరిశుభ్రత హరిత పాఠశాల కార్యక్రమంలో భాగంగా 2025 సంవత్సరానికి గాను నిజాంపేట మండలం నగరం ప్రభుత్వ పాఠశాల మొదటి స్థానాన్ని దక్కించుకుందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణి అన్నారు. ఆమె మాట్లాడుతూ.. పాఠశాల పరిశుభ్రత విషయం లో 61 అంశాల్లో పాఠశాల పురోగతిని పరిశీలించి రేటింగ్స్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ రేటింగ్స్ లో మండలంలోని నగరం తండా గ్రామంలో గల పాఠశాల ఫైవ్ స్టార్ రేటింగ్ తో మొదటి స్థానం లో నిలిచిందని ఆనందం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు వెంకటేష్, కల్పన ఉన్నారు.



## ఇందిరా మహిళా శక్తి భవనాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి

**- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**టైమ్స్ ఆఫ్ వార్త – ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి**



ఇందిరా మహిళా శక్తి భవనాన్ని త్వరితగతిన పూర్తి చేయాల ని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం నిర్మల్ గ్రామీణ మండలంలోని నాగ్నాయిపేట గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవనం పనులను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భవన నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. భవన నమూనా మ్యాపులను పరిశీలించి, అవసరమైన సవరణలపై సూచనలు చేశారు.భవన నిర్మాణం నాణ్యవంతంగా, సమయానికి పూర్తి కావాలని, సరిపడినంత మంది కూలీలను నియమించి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక ప్రదేశం కేటాయించాలన్నారు. భవనం చుట్టూ హద్దుల గుర్తులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.ఇందిరా మహిళా శక్తి భవనాలు రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతను పెంపొందించేందుకు చేపట్టిన ప్రాధాన్యమైన కార్యక్రమమనికలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు నిర్మాణ పనుల పురోగతిని పర్యవేక్షించాలని సూచించారు.అనంతరం కలెక్టర్ పట్టణంలోని బంగాల్‌పేట్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చేందుకు 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపడుతోందని, పనులను నాణ్యవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. దశలవారీగా నిధులు విడుదల చేయడం జరుగుతుందని, అధికారులు పర్యవేక్షణను క్రమం తప్పకుండా కొనసాగించాలని కలెక్టర్ అన్నారు. నిరుపేద లబ్ధిదారుల తమ సొంత ఇంటి కలను నెరవేర్చినందుకు ప్రభుత్వానికి, కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈఈ చందు జాదవ్, డీఈ తుకారం రాథోడ్, ఏఈఈ చందన్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసీల్దార్లు ప్రభాకర్, రాజు, ఎంపీడీవో గజానన్, హౌసింగ్, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలిస్ మెగా రక్తదాన శిబిరానికి భారీ స్పందన

**స్వయంగా రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచిన జిల్లా ఎస్పీ**

**రక్త దతలకు ప్రశంసా పత్రాలు అందజేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**టైమ్స్ ఆఫ్ వార్త – ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి**



పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీసు హెడ్ క్వార్టర్స్లో బుధవారం ఏర్పాటు చేసిన మెగా రక్త దాన శిబిరానికి భారీ స్పందన లభించింది. ఈ రక్తదాన శిబిరానికి భారీ ఎత్తున స్పందన రావడం పట్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హర్షం వ్యక్తము చేశారు . స్థానిక రక్తదాన శిబిరనికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ల అధికారులు సిబ్బంది జిల్లా వ్యాప్తంగా భారీ సంఖ్యాలో యువత, ప్రజాలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయడం పట్ల జిల్లా ఎస్పీ ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తేలిపారు. ఈ రక్తదాన శిబిరాలలో దాదాపు జిల్లా వ్యాప్తంగా 817 యూనిట్ల రక్తాన్ని పోలీసులు, ప్రజలు, ఔత్సాహికుల రక్తాన్ని రిమ్స్ బ్లడ్ బ్యాంకుకు అందజేసినట్లు ఎస్పి తెలిపారు. జిల్లా ఎస్పీ స్వయంగా రక్తదానాన్ని చేసి సిబ్బందికి స్ఫూర్తిదాయకంగా నిలవడం విశేషాం. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి జిల్లా ఎస్పీ స్వయంగా ప్రశంసా పత్రాలను అందించి అభినందించారు. ఈ సందర్భంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అమరవీరుల సమస్మరణ వారోత్సవాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని, ఒకప్పటి పోలీసులు చేసిన త్యాగాలను జిల్లా ప్రజలకు వివరించి అవగాహన కల్పించాలని తెలిపారు. ఒకప్పటి అమరవీరుల ప్రాణ త్యాగాల ఫలితమే ప్రస్తుత ఆదిలాబాద్ జిల్లా ప్రశాంత వాతావరణ కి కారణమని గుర్తు చేశారు. ప్రజలు పోలీసు అమరవీరులను ఎప్పటికి స్మరిస్తూ ఉండాలని తెలిపారు. ప్రజలు పోలీస్ లాను గౌరవించాలని, రాత్రనకా, పగలనకా, పండుగలు, కుటుంబ సభ్యులను విడిచి జిల్లా పోలీసు లు చెస్తున్నా కృషిని గుర్తు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, రిమ్స్ డైరెక్టర్ జయసింగ్ రాథోడ్, డీఎస్పీలు ఎల్ జీవన్ రెడ్డి, పోతారం శ్రీనివాస్, కమతం ఇంద్ర వర్ధన్, పట్టణ సిఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, రిమ్స్ సిబ్బంది, ఎన్జీవో నాయకులు, పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
23-10-2025



# రైల్వే స్టేషన్ టాయిలెట్స్‌లో నిలువు దోపిడీ...!

- ఇష్టారాజ్యంగా డబ్బులు వసూలు...
- రూపాయికి రూ.10వసూల్...
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు..
- పట్టించుకోని రైల్వే అధికారులు..









**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

రైల్వే స్టేషన్లలో ప్రయాణికులు నిలువు దోపిడీకి గురవుతున్నారు. రైల్వే స్టేషన్‌లో పే అండ్ యూజ్ సులబ్ కాంప్లెక్స్ లో ఒకటికి,రెంటికి వెళితే అధిక డబ్బులు ముక్కుపిండి వసూలు చేస్తున్నారు కాంట్రాక్టర్లు. ఇదేంటని ప్రశ్నించే వారిపై ఎదురు దాడికి పాల్పడుతున్నారు అక్కడుండే సిబ్బంది. అధిక వసూళ్లపై అక్కడున్న అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ప్రయాణికుల ఆరోపణలు. రైల్వే స్టేషన్లలో టాయిలెట్స్ కాంట్రాక్టర్లు అధిక వసూళ్లపై **'టైమ్స్ ఆఫ్ వార్త' ప్రత్యేక కథనం.**

దక్షిణ మధ్య రైల్వే పరిధిలో నిత్యం రద్దీగా ఉండే స్టేషన్లలో ప్రధానమైంది నిజామాబాదు జంక్షన్. ఈ స్టేషన్ మీదుగా నిత్యం పదుల సంఖ్యలో రైళ్లు రాకపోకలు సాగిస్తుంటాయి. అనేక మందికి ప్రయాణికులు ఈ స్టేషన్‌ను వినియోగించుకుంటున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం ప్లాట్‌ఫాంలపై రైల్వే శాఖ మూత్రశాలలు ఏర్పాటు చేసింది. వీటి నిర్వహణకై ప్రైవేట్ వ్యక్తులకు టెండర్ రూపంలో అప్పచెప్పడం జరిగింది. మూత్రానికి ఒక రూపాయి, మల విసర్జనకు రూ.3, స్నానానికి రూ.5 అని ధరలు నిర్ణయిస్తూ ఒక పట్టికను టెండర్ తగ్గించుకున్న వారికి ఇవ్వడం జరిగింది.కానీ.. ప్రైవేట్ వ్యక్తులు రైల్వే అధికారులు సూచించిన ధరల పట్టికను కనబడకుండా పక్కన పెట్టి ఇష్టానుసారంగా ప్రయాణికులను నిలువునా దోచుకుంటున్నారని పలువురు ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. గతంలో ఈ టాయిలెట్స్‌ను ఇండియన్ రైల్వేస్ స్టేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నడిపించేది. కానీ అసంస్థకు చెందిన అధికారులు సరిగ్గా పనిచేయకపకపోవడంతో మళ్ళీ ప్రైవేట్ వ్యక్తులకు అప్పచెప్పడం జరిగింది. టెండర్ పొందిన వారు నిర్వహణ కోసమని మరొకరికి సబ్ కాంట్రాక్ట్‌ను ఇచ్చారు. దీంతో ప్రయాణికులతో సంబంధం లేకుండా మాకు టెండర్‌లో పేర్కొన్న విధంగా డబ్బులు వస్తే చాలు అన్నట్టుగా రైల్వే అధికారులు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదే అదునుగా భావించిన ప్రైవేట్ వ్యక్తులు ఒక మాఫియాలా డబ్బు లు వసూలు చేస్తున్నారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు..

వందల కిలోమీటర్ల దూరం ప్రయాణించి వచ్చిన ప్యాసింజర్లు రైల్వే స్టేషన్‌లో టాయిలెట్ వినియోగిస్తే డబ్బులు అధికంగా వసూలు చేయడం ఎంతవరకు సమంజసం అంటూ హైదరాబాద్ నుంచి వచ్చిన ఓ ప్రయాణికుడు ఆవేదన వ్యక్తం చేశాడు. నేను షుగర్ పేషంట్‌ను టాయిలెట్ కోసమని ప్లాట్‌ఫామ్ ఒకటిలో ఉన్న మూత్రశాలకు వచ్చానని, ధరల పట్టికలపై యూరిన్ రూ. 1అని రాసి ఉంది. కానీ నా నుంచి బలవంతంగా రూ.10 వసూలు చేశారని ఆరోపించారు. తన ముందు ఒక వృద్ధ మహిళ, మరో కొంతమంది మహిళలు మలవిసర్జన కోసమని వచ్చారు. మలవిసర్జనకు రూ.3 అని ధరల పట్టికపై రాసి ఉంది. కానీ ఆమె నుంచి రూ.20 బలవంతంగా వసూలు చేశారని తెలిపారు. ప్రయాణికుల నుంచి అధికంగా చార్జీలు వసూలు చేస్తున్నాని ఇది ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు? అయితే టాయిలెట్స్ కోసం అధికంగా చెల్లించిన అక్కడున్న వారు సైతం నిలదీయండతో సదరు కాంట్రాక్టర్ ఉద్యోగి వారి డబ్బులు వాపస్ ఇచ్చేసాడు. దక్షిణమధ్య రైల్వే అధికారులు వెంటనే స్పందించి సంబందిత కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో దక్షిణ మధ్య రైల్వేకు చెడ్డపేరు వస్తదని ఆ ప్రయాణికులు సూచిస్తున్నారు. నిర్ణీత ధరలను ప్రదర్శించి, వాటికి కట్టుబడి ఉండేలా కాంట్రాక్టర్లను ఆదేశించాల్సిన బాధ్యత రైల్వే అధికారులదే. రద్దీగా ఉండే నిజామాబాద్ జంక్షన్‌లో ప్రయాణికులకు కనీస సౌకర్యం కోసం కూడా అధిక ధరలు చెల్లించాల్సి రావడంపై అధికారులు ఎలా స్పందిస్తారో చూడాలి.

### రైల్వే అధికారులు, కాంట్రాక్టర్ కుమ్మక్కు..?

రైల్వే స్టేషన్లో టాయిలెట్స్ కోసం సదరు కాంట్రాక్టర్ అధిక డబ్బులు వసూలు చేయడం పై ప్రయాణికులు అధికారుల పాత్రపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ముందే అధిక వసూళ్లకు పాల్పడడంపై రైల్వే అధికారులు, కాంట్రాక్టర్ కుమ్మక్కై జనాలను దోచుకొంటున్నారని ప్రయాణికులు ఆరోపిస్తూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దక్షణ మధ్య రైల్వే అధికారులు సులబ్ కాంప్లెక్స్ లో అధిక వసూళ్లపై జర కన్నేయుండ్రి అని ప్రయాణికులు కోరుతున్నారు.

## మోహన్ నాయక్ సేవలను మండల ప్రజలకు సద్వినియోగం చేసుకోవాలి

**టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి**



లీలా గ్రూప్ చైర్మన్ ప్రముఖ సంఘ సేవకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మోహన్ నాయక్ అందిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు అమరసేనారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని 2,3,4,5, వార్డుల ప్రజలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అమరసేనారెడ్డి మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లకు పుస్తె మట్టెలు కానీ ఆర్థిక సహాయం, చనిపోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ మెదక్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేస్తున్న మోహన్ నాయక్ సేవలను మండల ప్రజలు వినియోగించుకోవాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలందరికీ వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాబు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహేందర్ , మారుతి, నజీరుద్దీన్, వై వెంకటేశం, కోమాట సుధాకర్, గరుగుల శ్రీనివాస్, నాగరాజు, శ్రీశైలం, సామల మహేష్, తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయునిగా మారిన కలెక్టర్ రాహుల్ రాజ్

**టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి**



మెదక్ జిల్లా కౌడిపల్లి మండల వెల్మ కన్నె గ్రామంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి, ఫ్యాక్స్ కొనుగోలు కేంద్రంన్నీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాదలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు ప్రభుత్వ పాఠశాలలు నాణ్యమైన గుణాత్మక విద్యకు సోపానాలని, . ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద పిల్లలందరూ కూడా నాణ్యమైన విద్యద్వారా అభివృద్ధి పథంలోకి రావాలని దానికి ఉపాధ్యాయులపై ఆధారపడి ఉందని, కావున విద్యార్థులకు లెక్కలు మరియు ఆంగ్లం మీద పట్టు సాధించే విధంగా తర్ఫీది ఇవ్వాలని తెలిపారు. విద్యార్థులతో 30 నిమిషాల సేపు పాఠ్యాంశాలపై వివిధ ప్రశ్నలు అడగడం వారితో ముచ్చటించడం జరిగింది. ఉపాధ్యాయిని పదినిమిషాలు పాఠం చెప్పించి తర్వాత ఆమెను అభినందించారు. పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి, చిన్నారులకు, బాలింతలకు అంగన్వాడీ కేంద్రం అమలు చేస్తున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకుని, చిన్నారుల సామర్థ్యాలను పరిశీలించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

### దళారులను ఆశ్రయించి రైతులు నష్టపోవద్దు

### ప్రతి రైతు కనీసం మద్దతు ధర పొందాలి

### ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి

### వెంకటాపూర్ సింగిల్విండో చైర్మన్ కుమారస్వామి

**టైమ్స్ అఫ్ వార్త - ములుగు**



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి పిలుపునిచ్చారు. వెంకటాపూర్ పిఎసిఎస్ ఆధ్వర్యంలో వెంకటాపూర్, నల్లగుంట, జవహార్ నగర్ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను చైర్మన్ కుమారస్వామి ఆధ్వర్యంలో బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా రేగ కళ్యాణి మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని రైతులు దళారులకు అమ్మవద్దని తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తే కనీసం మద్దతు ధర లభిస్తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ రామిండ్ల రాజేందర్, నాయకులు జంగిలి రవి, మిల్కురి ఐలయ్య, కూరెళ్ల రామాచారి, చంటి భద్రయ్య, దగ్గు సంపత్ రావు, సీఈవో యాసం శంకర్, వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## అడిషనల్ కలెక్టర్‌కు జర్నలిస్టుల వినతి పత్రం అందజేత

**టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి**



ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను వెలికితీస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించాలని మెదక్ అదనపు కలెక్టర్ నగేష్ కు నిజాంపేట జర్నలిస్టులు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బండారి చంద్రయ్య మాట్లాడుతూ.. గత పది సంవత్సరాల నుండి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించ లేదని, ప్రస్తుత మెదక్ నియోజకవర్గం ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు ఇండ్ల స్థలాలు గూర్చి విన్నవించుకోగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఆర్డర్ కాపీని జర్నలిస్టులకు అందజేశారు. అట్టి లెటర్ ను బుధవారం జర్నలిస్టులు ఆర్డర్ కాపీని అదనపు కలెక్టర్ నగేష్‌కు అందజేశారు. కార్యక్ర మంలో జర్నలిస్టులు, జీడి చంద్రకాంత్ గౌడ్, ఊడేపు శ్రీకాంత్, కురుమ బాలరాజు, పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల కోసం వేయి కళ్ళతో ఎదురుచూపులు

### చెక్కులు పంపిణీ చేయాలని వేడుకలు

**టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి**




రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద పేదింటి ఆడపడుచుల కోసం కల్యాణ లక్ష్మి పథకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చింది. ఒక ఆడపిల్ల పెళ్లి చేసే తండ్రి కి కొంతమేర భరోసా గా కల్యాణ లక్ష్మి ఉపయోగపడుతుంది. ఈ మేరకు నిజాంపేట మండల వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో పేదింటి తల్లిదండ్రులు ఆడబిడ్డకు పెళ్లి చేశారు. కల్యాణ లక్ష్మికి అప్లై చేసినప్పటికీ సుమారు ఐదు, ఆరు నెలలుగా చెక్కులు పంపిణీ చేయడం లేదు. ఇది అధికారుల నిర్లక్ష్యమా! ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యమా! అనే సందేహాలు ప్రజల్లో మొదలయ్యాయి. కల్యాణ లక్ష్మి చెక్కుల కొరకు లబ్ధిదారులు వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తూ ఉన్నారు. దీనిపై సంబంధిత అధికారులు స్పందించి వెంటనే కల్యాణ లక్ష్మి చెక్కులను అందివ్వాలని వేడుకుంటున్నారు.

## రామప్ప దేవాలయ కట్టడానికి మంత్రముగ్ధులైన ఈఆర్‌సి చైర్మన్‌లు

**టైమ్స్ అఫ్ వార్త - ములుగు**



ప్రపంచ ప్రసిద్ధి గాంచిన రామప్ప దేవాలయాన్ని పంజాబ్ ఈ ఆర్ సి చైర్మన్ శ్రీ విష్వజిత్ కన్నా దంపతులు ఉత్తరప్రదేశ్ ఈఆర్‌సి చైర్మన్ శ్రీ అర్విండ్ కుమార్ దంపతులు సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమా శంకర్ లు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ విశిష్టత శిల్పకళ ప్రాముఖ్యత గురించి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వివరించారు. దేవాలయ ప్రాంగణాన్ని పరిశీలించిన వారు రామప్ప దేవాలయ శిల్పకళ, నిర్మాణ శైలి చూసి మంత్రముగ్ధులయ్యారు. అనంతరం వారు దేవాలయ సౌందర్యాన్ని ప్రశంసిస్తూ, ఇటువంటి ప్రాచీన కళా సంపదను సంరక్షించడం అత్యంత అవసరమని అభిప్రాయపడ్డారు. అలాగే స్థానిక అధికారుల కృషిని కొనియాడుతూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో డిఈ రాక్ భాస్కర్, ఏఎస్ కల్యాణ్ , డిఈ కన్స్ట్రక్షన్ ఎం ఆర్ టి సదానందం, ఎడిఈ ఆపరేషన్ ములుగు వెణుగోపాల్, వెంకటాపూర్ సబ్ఇంజినీర్ సాంబరాజు, వెంకటాపూర్ విద్యుత్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## పత్రికా కార్యాలయలపై దాడులు అనైతికం

### టీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎ.కొమురయ్య

**టైమ్స్ అఫ్ వార్త - ములుగు**



మడికొండలోని నమస్తే తెలంగాణ దినపత్రిక వరంగల్ యూనిట్ కార్యాలయంపై దాడినీ తీవ్రంగా ఖండిస్తున్నామని పత్రికకార్యాలయాలపై దాడులు చేయడం అనైతికమని టీయూడ బ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎనగందుల కొమురయ్య బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఏ రాజకీయ పార్టీల, ప్రజాప్రతినిధి అయినా ప్రజాస్వామ్యంలో నాలుగోస్థంభంగా ఉన్న మీడియా, పత్రిక విలేకరులపై బెదిరింపులకు దిగటం సరియైనవి కాదని, సమాజంలో జరుగుతున్న పరిణామాలపై వార్తలు రాసే స్వేచ్ఛ పత్రికలకు ఉంటుందని, పత్రికల్లో తమకు వ్యతిరేక వార్తలు వస్తే, వాటిని ఖండిస్తూ వివరణలు ఇవ్వాలే తప్ప , బెదిరింపులకు పాల్పడటం, భౌతిక దాడులకు దిగడం అప్రజస్వామికమన్నారు. పత్రికా కార్యాలయంపై దాడికి దిగిన దుండగులను వెంటనే అరెస్టు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

TIMES OF VARTHA (22-10-2025)_times of varha main (13-2).qxd 10/23/2025 7:08 AM Page 5



## నర్సరీల్లో ఉన్న ప్రతి మొక్కను చిన్న పిల్లలాగా చూసుకోవాలి

**ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచనలు చేసిన ములుగు అడిషనల్ డిఆర్డిఓ కృపాకర్**

టైమ్స్ అఫ్ వార్త - ములుగు



ప్రతి నర్సరీలో మొక్కలను కంటికి రెప్పలా చిన్న పిల్లలాగా చూసుకోవాలని ములుగు అడిషనల్ డిఆర్డిఓ కృపాకర్ అన్నారు. బుధవారం వెంకటాపూర్ మండలంలోని 10 గ్రామ పంచాయతీలలో నర్సరీలలో మొక్కలను పరిశీలించారు. ప్రతి గ్రామంలో పెద్ద మొక్కలు ఎన్ని ఉన్నాయి చిన్న మొక్కలు ఎన్ని ఉన్నాయి? హోమ్ సీడ్ ఎన్ని ఇచ్చారు, ఎవెన్యూ ప్లాంటేషన్కు ఎన్ని మొక్కలు పెట్టారు వాటిపైన పంచాయతీ కార్యదర్శులను ,ఫీల్డ్ అసిస్టెంట్లను అడిగి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా అడిషనల్ డి ఆర్ డి ఓ కృపాకర్ మాట్లాడారు.వెంకటాపూర్ ,ఎల్లారెడ్డిపల్లి ,నల్ల గుంట ,లక్ష్మీదేవి పేట, నరసింగాపూర్,లక్ష్మీపురం ,బూరుగుపేట, అడవిరంగాపూర్ ,మల్లయ్య పల్లి, చక్రవర్తి పల్లి గ్రామాలలో ప్రతి నర్సరీని పరిశీలించానని తెలిపారు. ఈ నర్సరీలలో మొక్కలను షిఫ్టింగ్, గ్రేడింగ్ తోపాటు వచ్చే సంవత్సరంలో ఏమైనా మొక్కలు పనిచేస్తాయి లేవా అని పరిశీలించాను అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఉపాధి కూలీలందరికీ ఈకేవైసీ చేయించాలని ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. వారి వెంట ఏపీవో మాలో రాజు, ఈసీ జనగం సురేష్, టి ఏ సురేష్, ఆయా గ్రామ పంచాయతీల సెక్రటరీలు నాగరాజు, రమేష్, ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు ఉన్నారు.

## జిల్లాలో పర్యటన రంగన్ని అభివృద్ధి చేయడానికే ప్రత్యేక చర్యలు

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

టైమ్స్ అఫ్ వార్త ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి



జిల్లాలో పర్యటన రంగన్ని అభివృద్ధి చేయడానికే ప్రత్యేక చర్యలు చేపడుతమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా బుద వారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో పర్యాటకంపై ఆసక్తి పెంపొందించేందుకు గత నెల 19వ తేదీన జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన, డ్రాయింగ్, ఉపోద్ఘాతం పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యాటకం రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో ప్రకృతి సౌందర్యం, జలపాతాలు, గిరిజన సంస్కృతి, చారిత్రక ప్రదేశాలు పర్యాటక ఆకర్షణ గా నిలుస్తున్నాయన్నారు. విద్యార్థులు ఈ సంపదను తెలుసుకొని ప్రపంచానికి పరిచయం చేసే దిశగా ఆలోచించాలని తెలిపారు. అనంతరం విజేతలకు సర్టిఫికెట్లు, ట్రోఫీలు కలెక్టర్ అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా పర్యాటక అధికారి రవికుమార్, గైడ్ లింగన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహ నిర్మాణ పనులను త్వరగ పూర్తి చేయలి

**౨ నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

టైమ్స్ ఆఫ్ వార్త - ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి



నిర్మల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహ పురోగతిని బుద వారం కలెక్టర్ అభిలాష అభినవ్ పరిశీలించారు.ఈ సందర్భంగా విగ్రహ నిర్మాణానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రతిపాదించిన నమూనాలో, అత్యంత నాణ్యంగా తెలంగాణ తల్లి విగ్రహ రూపకల్పన జరగాలన్నారు. నిర్ణీత గడువులోగా విగ్రహ నిర్మాణాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, కలెక్టర్ కార్యాలయ పర్యవేక్షకులు సూర్యారావు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల కోసం పోరాడిన అమరుడు కొమరం భీమ్



టైమ్స్ ఆఫ్ వార్త ౹ు బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం హనుమాజీపేట గ్రామంలో కొమరం భీమ్ 125వ జయంతి వేడుకలను ఆదివాసీ నాయక్ పోడ్ సంఘం ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. భీం విగ్రహానికి నివాళులు అర్పించి, ఆదివాసుల హక్కుల కోసం పోరాడిన అమరుడు, ఆరాధ్య దైవం అని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రాజేష్, నాయక్ పోడ్ గ్రామ అధ్యక్షుడు కొంకి సాయిలు, జిల్లా ఉపాధ్యక్షుడు పెంకటి గణేష్, పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి సమష్టి కృషి

**నూతన పాలకవర్గం పదవీ ప్రమాణం**

టైమ్స్ ఆఫ్ వార్త, భిక్కనూర్ :





బిక్కనూరు మండల కేంద్రంలోని శ్రీ సిద్ద రామేశ్వరస్వామి స్వయం భూలింగ మహా క్షేత్రం ఆలయ పునర్నిర్మాణ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం ఆలయ ఆవరణలో ఘనంగా జరిగింది. ఈ మహోన్నత కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ పాలకవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్ రావడం జరిగింది. పాలకవర్గం కమిటీలో కమిటీ చైర్మన్ గా తాటిపాముల లింబాద్రి, వైస్ చైర్మన్ గా అందె దయాకర్ రెడ్డి, డైరెక్టర్లుగా సింగారపు నరసమ్మ, నీల అంజయ్య, అమృత, సంతోష్ రెడ్డి, కార్తీక్, ఈశ్వర్ రెడ్డి, కిష్టయ్య, రమేష్ రెడ్డి, నారాయణ, బాగయ్య, బాపురెడ్డి, చీకోటి ప్రభాకర్ ప్రమాణ స్వీకారం చేశారు. పార్లమెంట్ సభ్యుడు సురేష్ శెట్కార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ భక్తుల సౌకర్యం కోసం సౌచాలయాలు ఇతర సౌకర్య నిమిత్తం ఎంపీ నిధుల నుండి 5 లక్షల రూపాయలు తక్షణమే మంజూరు చేస్తున్నానని ఈ సందర్భంగా ప్రకటించారు. మహ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ పవిత్రమైన స్థలం దేవాలయం మన కామారెడ్డి జిల్లాలో ఉండడం చాలా సంతోషకరం. ఈ దేవాలయానికి గతంలో అనగా 1992లో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో టీటీడీ కళ్యాణ మండపం నిర్మాణం చేపట్టిన ఘనత మాది అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ఈ గుడిపై నాకున్న ప్రేమతో భక్తుల కోరిక మేరకు దేవాలయ ప్రాంగణంలో సిసి రోడ్డు కు మండల నాయకుల కోరిక మేరకు గత మార్చి నెలలో 20 లక్షల రూపాయలు సీసీ రోడ్లకు మంజూరు చేసి పనులు కూడా పూర్తి చేసామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. భక్తుల సౌకర్యం కోసం సౌచాలయాలు గదుల నిర్మాణం ఇతర కార్యక్రమాల నిమిత్తం ప్రభుత్వం తరఫున పది లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ఈ సందర్భంగా ప్రకటించారు. దేవాలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత నూతన కమిటీ తీసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కమిటీ దేవాలయ అభివృద్ధికి పాటు పడుతూ భక్తులకు కావలసిన సౌకర్యాలైన గదులు ఇతర సౌకర్యాలకు కోసం నిధుల కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి మంజూరు తీసుకొచ్చి బాధ్యత నేను పూర్తిగా తీసుకుంటున్నానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీధర్, దేవాలయ అభివృద్ధికి తనవంతుగా ఎల్లవేళలా కృషి చేస్తున్న భిక్కనూరు వాసి సీనియర్ అడ్వకేట్ పెద్దబచ్చుగారి రామ్ రెడ్డి, సిద్ధగిరి సదాశివ మహంత్, మాజీ డిసిసి చైర్మన్ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మాజీ డిసిసి చైర్మన్ ఎడ్ల రాజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బల్యాల సుదర్శన్, మాజీ సర్పంచ్ పెద్ద బచ్చుగారి నరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ గాల్ రెడ్డి, వివిధ గ్రామాల నుంచి వచ్చిన మాజీ సర్పంచులు నాయకులు, భక్తులు, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ రోజా రెడ్డి, స్థానిక గ్రామపంచాయతీ కార్య నిర్వాణ అధికారి మహేష్ గౌడ్, గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# “ప్రమోద్ కుటుంబానికి ఆర్థికంగా, విద్యాపరంగా సహాయం అందిస్తా”

**పిల్లల 10వ తరగతి వరకు విద్యా ఖర్చులు భరిస్తా**

**కుటుంబం ఒంటరిగా లేదు, ప్రభుత్వం, ప్రజలు వారితో ఉన్నారని ధైర్యం**

**కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఇటీవల హత్యకు గురైన సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి ఆర్థికంగా, విద్యాపరంగా సహాయ సహకారాలు అందిస్తానని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన ప్రమోద్ కుటుంబాన్ని పరామర్శించారు. ప్రమోద్ తల్లి, భార్య, కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన ప్రమోద్ త్యాగం ఎప్పటికీ మరువలేమన్నారు.ఆయన కుటుంబం ఒంటరిగా లేదని, ప్రభుత్వం, ప్రజలు వారితో ఉన్నారని ధైర్యం చెప్పారు. ధన్‌పాల్ సూర్యనారాయణ వారి కుటుంబానికి ఆర్థికంగా, విద్యాపరంగా సహాయం అందిస్తానని ప్రకటించారు. అలాగే ప్రమోద్ పిల్లలు పదో తరగతి వరకు చదువుకునే విద్యా ఖర్చులు తానె భరిస్తాను అని హామీ ఇచ్చారు. విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుల్ ని రౌడీషీటర్ రియాజ్ దారుణంగా హతమార్చడం తీవ్ర బాధను కలిగించిందని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ శాఖ రౌడీ షీటర్ల పై కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. సిసిఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబ పరామర్శలో బీజేపీ సీనియర్ నాయకులు లోక భూపతి రెడ్డి,పెద్దోళ్ల గంగారెడ్డి,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోళ్ళ లక్ష్మి నారాయణ,బీజేపీ నాయకులు న్యాలం రాజు,శివ,ఆనంద్ రావు బీజేపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్‌లో అమరవీరులను స్మరిస్తూ క్యాండిల్ ర్యాలీ

టైమ్స్ ఆఫ్ వార్త ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి



పోలీస్ అమరవీరులను స్మరిస్తూ బుధవారం సాయంత్ర ఆదిలాబాద్ పట్టణంలోని కలెక్టర్ చౌరస్తాలో జిల్లా పోలీసులు, పట్టణ పోలీసు అధికారులు , రెండవ బెటాలియన్ అధికారుల అధ్వర్యంలో బుదవారం క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ముఖ్యఅతిథిగా పాల్గొని ర్యాలీని ప్రారంభించరు. ర్యాలీ లో ప్రతి ఒక్క పోలీసు సిబ్బంది క్యాండిల్ ని చేతున పట్టుకొని అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగించారు. ప్రస్తుత జిల్లా ప్రశాంత వాతావరణంలో కొనసాగడానికి ఒకప్పటి పోలీసు అమర వీరుల త్యాగ ఫలితమే కారణమని ఎస్పి గుర్తు చేశారు. ఆదిలాబాద్ జిల్లాకు చెందిన అమర వీరుల చిత్ర పటాల వద్ద క్యాండిల్ ర్యాలీని ముగించి నీవాళ్ళు అర్పించారు. జోహార్ జోహార్ పోలీస్ అమరవీరులు అంటు నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బి సురేందర్ రావు, డీఎస్పీ లు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, కమతం ఇంద్రవర్ధన్, రెండవ బెటాలియన్ సిబ్బంది అధికారులు, పట్టణ సీఐలు ఎస్ఐలు సిబ్బంది తదితరులున్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తకు ఆర్థిక సహాయం

**రాజీవ్ స్మారక్ భవన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.15 వేల సహాయం అందజేత**

టైమ్స్ ఆఫ్ వార్త - చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం తూర్పుగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త యాట నాగరాజు ఇటీవల కాలుకు గాయం కావడంతో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో రాజీవ్ స్మారక్ భవన్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రావుల మాధవరెడ్డి సూచన మేరకు మాజీ డీసీసీ కార్యదర్శి నల్ల నరేందర్ రెడ్డి బుధవారం రోజున రూ.15వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా నల్ల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలను పార్టీ ఎల్లప్పుడూ ఆదుకుంటుంది. కార్యకర్తలే పార్టీ బలం. వారి సంక్షేమం కోసం ట్రస్ట్ ఎల్లప్పుడూ ముందుంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ స్మారక్ భవన్ ట్రస్ట్ నాయకులు ఎం.ఎ. ఖయ్యుమ్, జీంద్రు అంజిరెడ్డి, నల్ల నర్సింహ, మందోళ్లగూడెం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు చప్పిడి దామోదర్ రెడ్డి, బోరేం వెంకట్ రెడ్డి, నల్ల గోవర్ధన్ రెడ్డి, యాట నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## షైన్ హై స్కూల్ లో ఘనంగా ఎల్లో డే సెలెబ్రేషన్స్..

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్




మండల పరిధిలోని షైన్ హై స్కూల్ లో ఎల్లో డే సెలెబ్రేషన్స్ చాలా ఘనంగా జరిగాయి. పిల్లలు అందరు పసుపు రంగు వస్త్రధారణలో వచ్చారు... చిన్నారులు ఆటపాటలతో అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా మాట్లాడుతూ, పసుపు శుభానికి, ఆశవాదానికి, వినోదానికి చిహ్నం అని, అన్నారు. పిల్లలను ప్రోత్సహించి, పసుపు రంగు దుస్తులలో పంపినందుకు తల్లిదండ్రులకి ధన్యవాదములు తెలిపారు...ఈ కార్యక్రమం లో కరెస్పాండంట్ అన్సార్ పాషా, డైరెక్టర్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ ఎ. శ్వేత, అడ్మినిస్ట్రేషన్ పి. నాగేశ్వరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరా పార్క్ వద్ద బీసీల మహాధర్నాను విజయవంతం చేయలి

టైమ్స్ ఆఫ్ వార్త ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి

బీ సీ రిజర్వేషన్ల బిల్లును 9 వ షెడ్యూల్ లో చేర్చాలనే డిమాండ్ తో అక్టోబర్ 24 న హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద చేపట్టనున్న బీసి"మహా ధర్నా" ను విజయవంతం చేయాలని బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో కన్వీనర్ కాసెట్టి లక్ష్మణ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ( బీ సీ ఐ ఎఫ్) మేధావుల ఫోరం చైర్మన్ మాజీ ఐఏఎస్ అధికారి టీ చిరంజీవులు ఆధ్వర్యంలో జరుగుతుంది అన్నారు. ముఖ్య అతిథులుగా హైకోర్టు మాజీ న్యాయమూర్తి ఈశ్వరయ్య , వీరితో పాటు పెద్దలు ,విశారధన్ మహారాజు పాల్గొంటున్నారు అన్నారు.ఈ మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయటానికి మన తెలంగాణ రాష్ట్రంలోని ముప్పై మూడు జిల్లాల నుంచి బీ సీ కులాలకు చెందిన అన్ని వర్గాల వారూ హాజరు కావాలని లక్ష్మణ్ పిలిపునిచ్చారు .ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య , కో కన్వీనర్ లు కడార్ల నరసయ్య , మూల భాస్కర్ గౌడ్ , మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆదేపు లక్ష్మీనారాయణ , ఖానాపూర్ నియోజకవర్గ కో కన్వీనర్ ఆంద్ర పురుషోత్తం గారు, జన్నారం మండల బీసీ సంఘం అధ్యక్షుడు గూడ అశోక్ , మహేంద్ర సంఘం నాయకుడు కోడి జుట్టు రాజయ్య గారు, పిల్లి మల్లయ్య జన్నారం మండల పూసల సంఘం మాజీ అధ్యక్షుడు గుడ్ల రాజన్న , కానుగంటి రాజన్న తదితరులు పాల్గొన్నారు.



TIMES OF VARTHA (22-10-2025)_times of varha main (13-2).qxd 10/23/2025 7:08 AM Page 6

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
23-10-2025


### నిబంధనలను ఉల్లంఘించి అక్రమంగా క్లాసులు నిర్వహిస్తున్న

# కాలేజీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డిఐఈఓ కు ఫిర్యాదు**

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి అక్రమంగా క్లాసులు నిర్వహిస్తున్న కాలేజీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డిఐఈఓ కు ఫిర్యాదు చేశారు. భారత్ ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్న జిల్లా కేంద్రంలోని గోల్డెన్ జూబ్లీ గర్ల్స్ ఇంటర్మీడియట్ కళాశాల పై చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవికుమార్ ను వినతిలో కోరారు. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పెద్ది సూరి మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్న సంబంధిత శాఖ అధికారులు మాత్రం స్పందించడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారన్నారు. దీనివలన పేద, మధ్యతరగతి విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో గల గోల్డెన్ జూబ్లీ బాలికల కళాశాల షిఫ్టింగ్ అనుమతి పొంది దాదాపు మూడు నెలలు కావస్తున్న ఇప్పటివరకు షిఫ్టింగ్ చేయకుండా పాత భవనంలోనే క్లాసులు నిర్వహిస్తున్న సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడం విడ్డూరమని అన్నారు. అలాగే రానున్న ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షల కొరకు పరీక్ష కేంద్రాల ఎంపిక ప్రక్రియ ప్రారంభమవుతుంది అయినా ఇప్పటివరకు గోల్డెన్ జూబ్లీ యాజమాన్యం కళాశాలను తరలించకుండా అక్కడే క్లాసులు నిర్వహించడం





వలన విద్యార్థులకు తీవ్ర నష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి వెంటనే జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి స్పందించి గోల్డెన్ జూబ్లీ ఇంటర్మీడియట్ కళాశాలను సీజ్ చేసి గోల్డెన్ జూబ్లీ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని లేనియెడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ నిజాంబాద్ నగర అధ్యక్ష కార్యదర్శులు గణేష్, పోషమైన మహేష్, యూఎస్ఎఫ్ఐ నగర ఉపాధ్యక్షులు వేణు, మారుతి తదితరులు పాల్గొన్నారు.

## చింతకాని పీహెచ్‌సీపై ఇమ్యూనైజేషన్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆకస్మిక తనిఖీ

**వ్యాక్సిన్ నిల్వ విధానాలు, రికార్డుల పరిశీలన**

**తగు సూచనలు చేసిన అధికారి**

**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**



చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇమ్యూనైజేషన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చందు బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని వ్యాధి నిరోధక టీకాలు నిల్వ చేసే ఫ్రీజర్లు, వ్యాక్సిన్ నిల్వ విధానాలు, నమోదు రికార్డులు తదితర అంశాలను పరిశీలించి, సంబంధిత సిబ్బందికి తగు సూచనలు చేశారు. డాక్టర్ చందు మాట్లాడుతూ వ్యాక్సిన్ పాడవకుండా ఉండేందుకు ఐస్ ప్యాకులు సరిగా ఉంచాలి. నిల్వ విధానం సాంకేతికంగా సక్రమంగా ఉండాలి అని సూచించారు. గర్భిణీ స్త్రీల నమోదు శాతం వందకు వంద చేరేలా చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పుల సంఖ్యను పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్, సిహెచ్ఓ వీరేందర్, ఫార్మసిస్ట్ సిరాజ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వాల్ రైటింగ్

**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**




సిపిఐ పార్టీ శత జయంతి ముగింపు ఉత్సవాల డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే మహా ప్రదర్శిన భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి కోరుతూ ఈ రోజు చింతకాని మండలం నేరడ గ్రామంలో సిపిఐ పార్టీ గ్రామ శాఖ వారి ఆధ్వర్యంలో వాల్ రైటింగ్ రాయించడం జరిగినది .ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గం సభ్యులు పావులూరి మల్లికార్జున్, సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు ,మండల నాయకులు గోగుల ఆదినారాయణ, గ్రామ శాఖ కార్యదర్శి షేక్ దస్తగిరి ,గ్రామ శాఖ సహాయ కార్యదర్శి మట్టా రవి, ధోని, వెంకన్నతదితరులు ఉన్నారు.

## పేకాట వస్తావరాలపై పోలీసుల మెరుపు దాడులు..14 మంది అరెస్ట్...

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ పట్టణ పరిధిలోని దేశాయి పేట్, సోమేశ్వర్, బాన్సువాడ ప్రాంతాల్లో పేకాట స్థావరాలపై పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. 14 మంది పేకాట ఆడిన వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 47,610 నగదు, 10 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అట్టి వ్యక్తులపై కేసులు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సిఐ తెలిపారు. ఈ ఘటన 21 రాత్రి చోటుచేసుకుంది.

## మానిక్ బండార్ గ్రామంలో కొమురం భీం జయంతి వేడుకలు



**టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్**

మాక్లూర్ మండలం మాణిక్ బండార్ గ్రామంలో స్థానికులు,మాక్లూర్ మండల నాకేపోడు సంఘం ప్రధాన కార్యదర్శి,మాజీ మండల అధ్యక్షులు ఆకులరవి, మానిక్ బండార్ నాకేపోడు కులపెద్దలతో కలిసి, బుధవారం కొమురం భీం 125 వ జయంతిని ఘనంగా జరుకొన్నారు. నడిగ్రామంలో గల కొమురంభీం విగ్రహానికి పూల మాల వేసి, కొబ్బరికాయలు కొట్టి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జల్ జంగల్ జమీన్ అని నినదించి ఆదివాసుల హక్కులకోసం అలుపెరగని పోరాటం చేసిన విప్లవ కెరటం కొమరక్ భీం అన్నారు. ఈ కార్యక్రమంలో ఈయతోపాటు, సుంకరి అనీల్, అవీన్, అరుణ్ ,భూపతి,మహేష్, భూమేష్, సందీప్, కులపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు నాణ్యమైన ఆహారం అందేలా చూడండి

**పాఠశాలలో వంట వసతులు పరిశీలించిన పర్సగాని లక్ష్మణ్.**



**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**

చింతకాని మండల పరిధిలోని చిన్నమండవ హై స్కూల్ ను సందర్శించిన నాగులవంచ సహకార సంఘం మెంబెర్ పర్సగాని లక్ష్మణ్.బుధవారం నాడు గ్రామంలోని పాఠశాల ఆవరణలో ఉన్న వంట కార్యక్రమాలను పరిశీలించి పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని కోరారు. ఈ కార్యకమంలో హై స్కూల్ హెడ్ మాస్టర్ జెట్టి రాంబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీకి కృతజ్ఞతలు తెలిపిన గౌడ సంఘ సభ్యులు

**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**

గత ఆరు నెలల నుంచి సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం వద్ద వాటర్ పైప్ లీకేజీ అవ్వడం వలన, నీటి సమస్య ఏర్పడింది. ఈ విషయాన్ని సెక్రటరీ చిరంజీవి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే ఈ సమస్య గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి పరిష్కరించడం జరిగింది. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బజార్ తరఫునుంచి నాగులవంచ గ్రామ సెక్రెటరీ కి మరియు పంచాయతీ సిబ్బందికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపినారు.



## బిఆర్ఎస్ నాయకుల పరామర్శ.

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**



చిన్న మండవ గ్రామానికి చెందిన భీఆర్ఎస్ నాయకులు పర్చగాని ఏడుకొండలు తల్లి పర్చగాని భారతమ్మ కి ఇటీవల కాలు తుంటి వెముక ఇరగటం మూలాన మమత ఆసుపత్రిలో శాస్త్రచికిత్స జరిగినది .భీఆర్ఎస్ జిల్లా నాయకులు మాజీ రైతు సంఘ నాయకులు మంకిన రమేష్,తిర్లాపురం భీఆర్ఎస్ నాయకులు బండి రామారావు పరామర్శించిధైర్యాన్నిచెప్పారు.

## భారతమ్మను పరామర్శించిన మరీదు రామకృష్ణ గౌడ్

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**



చింతకాని మండల పరిధిలోని చిన్నమండవ గ్రామానికి చెందిన పర్చగాని వెంకటనారాయణ భార్యకి ఇటీవల కాలు జారి క్రింద పడడం వళ్ళ కాలు తొంటి విరిగి మమత హాస్పిటల్ లో ఆపరేషన్ చేయడం జరిగినది. ఈ విషయం తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ నాయకులు హాస్పిటల్ కి వెళ్లి వారిని పరామర్శించి, వారికి మనోధైర్యాన్ని నింపి, త్వరగా కోలుకోవాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మరీదు రామకృష్ణ గౌడ్, తూమాటి సత్యనారాయణ రెడ్డి, డీలర్ పర్చగాని తిరుపతిరావు, మోచర్ల చంద్రశేఖర్, ఆత్మకూరి శ్రీను తదితరులు పాల్గొని వారి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకున్నారు.

## గుంజలి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.**

మాక్లూర్ మండల గుంజలి గ్రామ ంలో ఖరీఫ్ సీజన్‌కు సంబం ధించి వరి ధాన్యం కొను గోలు కేంద్రం బుధవారం ఆర్మూర్ ఎంఎమ్మెల్లే పైడి రాకేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు పండించిన ధాన్యాన్ని నాణ్యతా ప్రమాణాల ప్రకారం విక్ర యించి మద్దతు ధరను పొందా లని కోరారు.జిల్లా కలెక్టర్, సూచనల మేరకు రైతులు తమ ధాన్యాన్ని 17శాతం కంటే తక్కువ తేమ శాతం ఉండే విధంగా తూర్పారపెట్టి శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ప్రకారం, ఏ-గ్రేడ్ ధాన్యానికి రూ.2,389 రూపాయలు,అలాగే బి-గ్రేడ్ ధాన్యానికి రూ.2,369 రూపాయలు లభిస్తుందని ఆయన తెలిపారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో మాక్లూర్ మండల బీజేపీ అధ్యక్షులు మాదారి మమత రాజేశ్వర్,బడుగు సత్యం,గోవురు ఒడ్డెన్న, శేఖర్, రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# షీ టీమ్ తో మహిళలు, పిల్లలకు భద్రత,భరోసా

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

మహిళలు, పిల్లలకు భద్రత, భరోసా కల్పించడం కోసమే షీ టీం పనిచేస్తుందని జిల్లా షీ టీం సభ్యులు తెలిపారు. బుధవారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్ధిని విద్యార్థులకు జిల్లా షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా షీ టీం సభ్యులు మాట్లాడుతూ, ముందుగా జిల్లాలో ఉన్న షీ టీమ్, దాని ప్రాముఖ్యత, నిర్వహించే విధుల గురించి, మానవ అక్రమ రవాణా,ఫోక్సో చట్టాల గురించి, బాల్య వివాహాలు దాని పరిణామాల గురించి, ఈవ్ టిజింగ్, టి సేవ్ అప్లికేషన్ తదితర అంశాల గురించి, ఫోకో యాక్ట్, సోషల్ మీడియా, దాని పరిణామాల గురించి, సైబర్ క్రైమ్స్, సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 గురించి, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజ రుగ్మతల గురించి, సమాజంలో జరుగుతున్న నేరాలు, వాటి నుండి ఎలా రక్షణ పొందాలి ,మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి అవగాహన కల్పించారు. ఎవరైనా డ్రగ్స్ సేవించిన, మహిళలను వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా రామగుండం షీ టీమ్ నెంబర్ 6303923700 కు ఫిర్యాదు చేయాలని, వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది తెలిపారు. అత్యాశకు పోయి సైబర్ క్రైమ్, ఆన్లైన్ మోసాలకు, లోన్ యాప్ లకు గురవుతున్నారని, వాటి జోలికి పోకుండా ఉండాలని సూచించారు. ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వగలరని తెలిపారు. అదే విధంగా మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే డయల్ 100కి ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు శ్రవణ్, దివ్య కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
23-10-2025



# జిల్లాలో వరిధాన్యం సేకరణ ఏర్పాట్లు భేష్...

### అభినందించిన స్పెషల్ ఆఫీసర్...

### కలెక్టర్ తో కలిసి కొనుగోలు కేంద్రాల పరిశీలన...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఖరీఫ్ సీజన్ లో రైతులు పండించిన వరిధాన్యం సేకరణ కోసం నిజామాబాద్ జిల్లాలో ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేశారని నిజామాబాద్ ఉమ్మడి జిల్లాకు స్పెషల్ ఆఫీసర్ అయిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, సీనియర్ ఐ.ఏ.ఎస్ అధికారిణి లక్ష్మి అభినందించారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ లతో కలిసి బుధవారం ఆమె ఎడపల్లి మండల కేంద్రంలో ఐకెపీ, సహకార సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె సందర్శించారు. కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వల వివరాలతో కూడిన రికార్డులను తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చిన రైతులను పలుకరించి, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. తమకు ఎలాంటి ఇబ్బందులు లేవని, నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యం తెచ్చిన వెంటనే తూకం వేసి, ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్నారని రైతులు తెలుపడం పట్ల స్పెషల్ ఆఫీసర్ సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రంలోనే మొట్టమొదటగా నిజామాబాద్ జిల్లాలో రైతులకు బిల్లుల చెల్లింపుల కోసం ట్యాబ్ ఎంట్రీలు చేస్తుండడం పట్ల కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డిని అభినందించారు. స్లాట్ బుకింగ్, ఎఫ్ఏక్యూ ప్రమాణాల గురించి రైతులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అన్ని కేంద్రాలలో ప్యాడీ క్లీనర్లు, ధాన్యం ఆరబట్టే యంత్రాలు, మాయిశ్చర్ మీటర్లు, గ్రెయిన్ క్యాలిపర్లు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా జరిగేలా కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి జిల్లాలో కొనుగోలు కేంద్రాల నిర్వహణ తీరుతెన్నుల గురించి స్పెషల్ ఆఫీసర్ కు వివరించారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలతో పోలిస్తే, నిజామాబాద్ జిల్లాలో ముందస్తుగానే ధాన్యం దిగుబడులు వస్తాయని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని దిగుబడులు చేతికందే సమయానికి కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. గత సీజన్ లో 606 కేంద్రాలు ఉండగా, ఈసారి 670 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పటికే 400 వరకు కేంద్రాలు నెలకొల్పామని అన్నారు. జిల్లాలో ఐ.కె.పి మహిళా సంఘాలు చురుకుగా ఉన్నందున ఎక్కువ సంఖ్యలో వారికి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ



బాధ్యతలు అప్పగించామని తెలిపారు. ప్రతి కేంద్రంలో అన్ని సదుపాయాలు ఉండేలా పకడ్బందీ పర్యవేక్షణ జరుపుతున్నామని, ఏ దశలోనూ రైతులు ఇబ్బంది పడకుండా జాగ్రత్తలు తీసుకున్నామని అన్నారు. 17శాతానికి లోబడి తేమ శాతంతో కూడిన ధాన్యం తెచ్చిన వెంటనే తూకం జరిపించి, వెంటదివెంట నిర్దేశిత మిల్లులకు ధాన్యం తరలిస్తున్నారని, మిల్లుల నుండి ఎప్పటికప్పుడు ట్రక్ షీట్లు తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేయిస్తున్నామని తెలిపారు. కౌలు రైతులు పంట పండించినట్లయితే, నేరుగా వారి ఖాతాలలోనే బిల్లులు జమ అయ్యేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. ఇప్పటికే జిల్లాలోని రైతుల ఖాతాలలో డబ్బులు జమ కావడం ప్రారంభం అయ్యిందని, పలు సాంకేతిక ఇబ్బందులు ఎదురవుతున్నందున వాటిని అధిగమించిన మీదట ఈ ప్రక్రియ మరింత వేగవంతం అవుతుందని తెలిపారు. వీరి వెంట డీఆర్డీఓ సాయగౌడ్, డీ.ఎస్.ఓ అరవింద్ రెడ్డి, డీ.సీ.ఓ శ్రీనివాస్ రావు, మార్కెటింగ్ శాఖ ఏ.డీ గంగవ్వ, స్థానిక అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఉన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను సందర్శించిన కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

ఆర్మూర్ డివిజన్ లో రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి బుధవారం సందర్శించారు. జక్రాన్పల్లి మండలం మునిపల్లి, ఆర్మూర్ మండలం పిప్రి గ్రామాలలో కొనసాగుతున్న కేంద్రాలను పరిశీలించారు. రైతుల నుంచి సేకరించిన మొక్కజొన్న పంట నాణ్యతను తనిఖీ చేశారు. కేంద్రాల వద్ద ఆరబెట్టిన మొక్క జొన్న నిల్వలను పరిశీలించి, రైతులతో మాట్లాడారు. కనీస మద్దతు ధర అందించేందుకు వీలుగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తేమ 14 శాతానికి లోబడి ఉండేలా ఆరబెట్టి, శుభ్రపర్చిన మొక్కజొన్న పంటను కేంద్రాలకు తెచ్చి పూర్తి స్థాయిలో మద్దతు ధర పొందాలని సూచించారు. కాగా, కొనుగోలు కేంద్రాలలో రైతులకు తగిన సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, రైతులు తెచ్చిన పంట నాణ్యతా ప్రమాణాలకు లోబడి ఉంటే వెంటనే తూకం జరిపించి, ట్యాబ్ ఎంట్రీ చేయాలని కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగేలా కృషి చేయాలని అన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, జిల్లా సహకార అధికారి శ్రీనివాస్ రావు, మార్క్ ఫెడ్ డీ.ఎం మహేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఘనంగా స్వాతి నక్షత్ర కళ్యాణం...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామ శివారులో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో బుధవారం స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు, కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు ఆలయానికి తరలివచ్చారు. ప్రతి నెల స్వాతి నక్షత్రం రోజున నిర్వహించే స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనేందుకు ఉదయం నుండే భక్తులు భక్తిశ్రద్ధలతో ఆలయానికి చేరుకున్నారు. ఉదయం నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కొండమాచార్యులు ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చరణల మధ్య స్వామివారి కల్యాణం కమనీయంగా జరిగింది. కళ్యాణం సందర్భంగా భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కళ్యాణం అనంతరం స్వామివారి పల్లకీ సేవ నిర్వహించారు. అలాగే భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం స్వామివారి ఉంజాల్ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఓ వేణు, ఆలయ సిబ్బంది రఘు, తదితరులు, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ రూరల్

ఇందల్వాయి మండలం వెంగల్ పాడ్, తాటితండా గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం విక్రయించుకునేలా అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి, ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని ఆయన తెలిపారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు పెద్దపీట వేస్తుందని, నిజామాబాద్ జిల్లాలో గత ధాన్యం కొనుగోలు ఐకెపి ఆధ్వర్యంలో 100 సెంటర్ ఇస్తే, ప్రస్తుతం 200 ధాన్యం కొనుగోలు ఐకెపి కేంద్రాలకు అప్పజెప్పిందని అన్నారు. గత ధాన్యం కొనుగోలు ఐకెపి మహిళలకు కోటి రూపాయల లాభం వచ్చిందని అన్నారు. 200 ఐకెపి సెంటర్ల వల్ల ఐకెపి మహిళలకు సుమారు రెండు కోట్ల లాభం వస్తుందని అంచనా వేశారు. సిఎం రేవంత్ రెడ్డి మహిళలను కోటీశ్వర్లుగా చేయడమే ప్రధాన ధ్యేయంగా పెట్టుకున్నారని అన్నారు. రైతులు ఇచ్చిన ధాన్యానికి రసీదు కచ్చితంగా ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఎటువంటి అవకతవకలు జరగకూడదని ఐకెపి అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇందల్వాయి మా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్, చింతల కిషన్, లింగాపూర్ సంతోష్ రెడ్డి, రాయసింగ్, పరశురాం నాయక్, ఐకెపి సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులను పరామర్శించిన పోలీస్ కమిషనర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

తెలంగాణ రాష్ట్ర డి.జి.పి ఉత్తర్వుల మేరకు పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అమరులైన పోలీస్ కుటుంబ సభ్యులను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది వారి కుటుంబ సభ్యులను కలిసి అమరుల ఫోటోలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులతో ప్రభుత్వం నుంచి అందిన సహాయ సహకారాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా ప్రభుత్వం నుంచి సహాయ సహకారం కావాల్సిన, ఇంకా ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. అమరులైన పోలీస్ కుటుంబాలకు అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, వారి బాగోగులను పర్యవేక్షించాలని తెలిపారు. వారి కుటుంబాలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని, ఎలాంటి సమస్యలు దృష్టికి తీసుకురావాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు డీ.సీ.పీ (అడ్మిన్) బస్వారెడ్డి, నిజామాబాద్ ఏ సి.పి రాజ వెంకటరెడ్డి, ఎన్.ఐ.బి ఇన్స్పెక్టర్ వెంకటయ్య, రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ ఆరిఫ్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు షకిల్ పాషా, సిబ్బంది పాల్గొన్నారు.

## రక్తదానం చేసే వారికి గుండె జబ్బులు వచ్చే అవకాశాలు తక్కువ...

### ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్

### జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు..



టైమ్స్ ఆఫ్ వార్త ఝ బాన్సువాడ:

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో అనీమియా వ్యాధితో బాధపడుతున్న మంజుల కు అత్యవసరంగా బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో సింగరాయపల్లి గ్రామానికి చెందిన అన్నెబోయిన ప్రశాంత్ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి సకాలంలో రక్తాన్ని అందజేసి ప్రాణదాతగా నిలవడం జరిగిందని ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ రక్తదానం పట్ల అవగాహనను పెంపొందించుకోవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వేల ప్రకారం రక్తదానం చేసే వారికి గుండె జబ్బు క్యాన్సర్ కొలెస్ట్రాల్ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని తెలియజేయడం జరిగిందని రక్తదానం చేయడం అంటే తోటి వారి ప్రాణాలను కాపాడమే కాకుండా మన ప్రాణాలను కూడా కాపాడుకోవచ్చునని అనే విషయాన్ని అన్నారు, రక్తదానానికి ముందుకు వచ్చిన రక్తదాతకు అభినందనలు తెలియజేశారు.

## దొనబండ ఎస్సీ హాస్టల్ వార్డెన్ సురేష్‌ను విధుల నుండి తొలగించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-.

జిల్లాలోని దొనబండ ఎస్సీ హాస్టల్ వార్డెన్ సురేష్ ను శాశ్వతంగా విధుల నుండి తొలగించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పిడిఎస్యూ ఆధ్వర్యంలో బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత కార్యాలయ సముదాయంలో జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి దుర్గాప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ, గత విద్య సంవత్సరం హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీలు ఇవ్వకుండా, తన సొంతానికే వాడుకున్నాడని ఆరోపించారు. అదేవిధంగా హాస్టల్లో మెనూ పాటించకుండా, విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉంటూ, సమయపాలన పాటించడం లేదన్నారు. దొనబండ హాస్టల్ వార్డెన్ గా ఉంటూ ఏఎస్డబ్ల్యూఓ గా పనిచేస్తున్న సమయంలో తోటి హాస్టల్ వార్డెన్ లతో అసభ్య పదజాలంతో దూషించాడని, ఏఎస్డబ్ల్యూఓ సురేష్ వేధింపుల వల్ల జిల్లాలోని లక్షెట్టిపేట్ హాస్టల్ వార్డెన్ ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్నాడనే ఆరోపణలు ఉన్నాయని హాస్టల్ అసోసియేషన్ సంఘం నుండి కలెక్టర్ ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఇన్ని సమస్యలకు కారణమైనటువంటి దొనబండ హాస్టల్ వార్డెన్ సురేష్ ని శాశ్వతంగా విధుల నుంచి తొలగించి, విద్యార్థులకు న్యాయం చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఇప్పటివరకు దొనబండ ఎస్సీ హాస్టల్లో పేరెంట్స్ సమావేశం పెట్టలేదని, దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. వార్డెన్ సురేష్ టెండర్ నుండి సరుకులు తీసుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ, సొంత కిరాణం నుండి సరుకులు తెచ్చుకుంటున్నాడని ఆరోపించారు. ఏఎస్డబ్ల్యూఓ గా పనిచేస్తున్నప్పుడు సురేష్ విధులకు ఆటంకం కలిగిస్తూ, తోటి హాస్టల్ వార్డెన్లను అసభ్య పదజాలంతో మాట్లాడేవాడని, నూతన వేధింపులు తాళలేక ఒక వార్డెన్ ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్నాడని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఈ హాస్టల్ వార్డెన్ సురేష్ ను వెంటనే సరెండర్ చేసి, దొనబండ ఎస్సీ హాస్టల్ కి మరొక వార్డెన్ ను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యూ జిల్లా నాయకుడు కే కార్తీక్ పాల్గొన్నారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# విద్యార్థులకు గుణాత్మక విద్య అందించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు గుణాత్మక విద్య అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నెన్నెల మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి, తరగతి గదులు, రిజిస్టర్లు, వంటశాల, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని తెలిపారు. మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, వ్యక్తిగత పరిశుభ్రత ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. విద్యాలయం పరిధిలో చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి, త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థినులకు ఫిజిక్స్ సబ్జెక్టులో పలు అంశాలను బోధించి, వారి అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. మండల తహశీల్దార్ శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి తో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి, ఉద్యోగుల హాజరు పట్టికను పరిశీలించారు. అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, మండల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. మొక్కలు నాటేందుకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిశీలన పురోగతిని పరిశీలించి, రికార్డులను సరి చూసి, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి, సంబంధిత అధికారుల సమన్వయంతో త్వర గా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ రకాల ధ్రువ పత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి, విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. పాఠశాలలో చేపట్టిన మూత్రశాలల నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులను వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేయాలని, ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యత, నిత్యవసర సరుకులు నిల్వ చేసే గదిని పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. వంట సమయంలో పారిశుధ్య నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ కార్యదర్శుల అధికారి సతీష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆలయ అధ్యక్షుడుగా ఆర్షపల్లి సాయిరెడ్డి..



టైమ్స్ ఆఫ్ వార్త ఘ- బాన్సువాడ:

బాన్సువాడ అయ్యప్ప సేవా సమితి (అయ్యప్ప ఆలయ) అధ్యక్షుడు గా పాత బాన్సువాడ కు చెందిన ఆర్షపల్లి సాయిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆలయ అర్చకులు సావేళ పురుషోత్తమ శర్మ,జపాల చంద్రశేఖర్ శర్మ ల అర్చకత్వంలో సాయిరెడ్డి కి పూలమాల వేసి దీవించారు. ఈ సందర్భంగా ఆయన కు పలువురు మాజీ కార్యవర్గ సభ్యులు, ఆలయ వ్యవస్థాపక గురుస్వామి బెజుగం శంకర్ గురుస్వామి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం బాన్సువాడ పట్టణ బిజెపి నాయకులు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.శంకర్ గురుస్వామి తో పాటు ఆలయ మాజీ అధ్యక్షులు మామిండ్ల రాజు ,ర్యాల విఠల్ రెడ్డి, గురు స్వాములు గోష్కె సాయి ప్రసాద్, జాయ్ వీరప్ప, సిద్ధి మహేష్,బిందు వెంకటేశం,పిచ్చుక హన్మండ్లు,చౌదరి వెంకటేశం, అశోక్ రావు, నక్క లక్ష్మ మన, తేలుకుంట శ్రీధర్, ధనగారి కృష్ణారెడ్డి, కొనాల గంగారెడ్డి, వారాల రఘు, బెజుగం మాణిక్యం, కారట్లపల్లి శంకర్ గౌడ్, గుండ్ల కృష్ణ, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మి



టైమ్స్ ఆఫ్ వార్త ఘ బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని మార్కెట్ కమిటీ లో గల దాన్యం కొనుగోలు కేంద్రం ను బుధవారం నాడు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మీ సందర్శించినారు. వారితో పాటు కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ , సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా డిఆర్డిఓ సురేందర్ , జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి , జిల్లా కో-ఆపరేటివ్ అధికారి రామ్మోహన్ , జిల్లా సివిల్ సప్లై అధికారి వెంకటేశ్వర్లు , డిఎం సివిల్ సప్లై శ్రీకాంత్ ,బాన్సువాడ పిఎసిఎస్ చైర్మన్ ఏరవాల కృష్ణారెడ్డి,ఏఎంసీ చైర్మన్ మంత్రి అంజవ్వ గణేష్ , రైతులు, వివిధ సొసైటీల సెక్రటరీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో గల సమస్యల గురించి రైతులను, అధికారులను అడిగి తెలుసుకున్నారు, ఈ కేంద్రంలో కావలసిన తేమయంత్రాలను, ప్యాడి క్లీనర్ లను సరఫరా చేస్తామని తెలియ జేసినారు. అక్కడ ఉన్న రైతులు ప్రస్తుతం సరఫరా చేసిన ధాన్యం ఆరబెట్టడానికి డ్రైయర్లు చాలా చిన్నగా ఉన్నాయని ఎక్కువ ధాన్యం ఆరబెట్టడానికి పెద్ద డ్రైయర్లను సరఫరా చేయవలసిందిగా కోరగా ఈ విషయమై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని తెలియజేసినారు.

# సిఎంఆర్ లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలి



## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ఖరీఫ్ రబీ లకు 2024- 25 సంవత్సరానికి సంబంధించి జిల్లాలోని రైస్ మిల్లులకు కేటాయించిన సిఎంఆర్ డెలివరీ లక్ష్యాలను త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి పౌరసరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు, రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, 2024- 25 సంవత్సరం ఖరీఫ్, రబీ లకు సంబంధించి జిల్లాలోని రైస్ మిల్లులకు కేటాయించిన సిఎంఆర్ డెలివరీ లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు, రైస్ మిల్లర్ల నిర్వాహకుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. కేటాయించిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేసుకుని 2025- 26 సంవత్సరం ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం కొరకు బ్యాంక్ గ్యారంటీలు, ఒప్పందాలు సమర్పించాలని తెలిపారు. లక్ష్యాలు పూర్తి చేయని డిఫాల్టర్ రైస్ మిల్లులకు ధాన్యం కేటాయించడం జరగదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# అక్టోబర్ 24న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి ప్రోగ్రాం అధికారుల సమావేశం



## జిల్లా జాతీయ సేవా పథకం కన్వీనర్ డాక్టర్ ఉదారి చంద్రమోహన్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని వివేకవర్ధిని డిగ్రీ, పీజీ కళాశాలలో ఆగస్టు 24న ఉమ్మడి అదిలాబాద్ జిల్లా స్థాయి ప్రోగ్రాం అధికారుల సమావేశం నిర్వహించడం జరుగుతుందని జిల్లా జాతీయ సేవా పథకం కన్వీనర్ డాక్టర్ ఉదారి చంద్రమోహన్ గౌడ్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె ప్రతాప్ రెడ్డి, కోఆర్డినేటర్ ప్రొఫెసర్ నారాయణ లు హాజరవుతున్నారని, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని జూనియర్, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్ లు, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారులు హాజరై, సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమానికి హాజరయ్యే జూనియర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లు, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారులు 2024 - 25 సంవత్సరానికి గాను రెగ్యులర్ యాక్టివిటీస్, స్పెషల్ క్యాంప్ లకు సంబంధించిన రిపోర్టులను తీసుకు రావాలని, 2025 - 26 సంవత్సరానికి గాను యాక్షన్ ప్లాన్, వాలంటీర్ల డేటాను తీసుకురావాలని సూచించారు.

# పిడిఎస్ బియ్యం పట్టివేత

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని సిసిసి నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుంద రయ్య కాలనీలో బుధ వారం ఐదు క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని పోలీసులు స్వా ధీనం చేసుకున్నారు. నస్పూర్ ఎస్ఐ ఉపేందర్ రావు తెలిపిన వివరాల ప్రకారం సిసిసి నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తోళ్లవాగు వద్ద పాట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో బొలెరో వాహనాన్ని తనిఖీ చేయగా, జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణం ఎన్టీఆర్ నగర్ కు చెందిన చింతల మోజెస్ అనే వ్యక్తి పిడిఎస్ బియ్యాన్ని మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఈమేరకు అతనిపై కేసు నమోదు చేసి, బియ్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.

# 26న మెగా జాబ్ మేళ ను సద్వినియోగం చేసుకోండి

## ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

జిల్లాలోని బెల్లంపల్లి ఏఎంసీ మైదానంలో అక్టోబర్ 26న బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, సింగరేణి యాజమాన్యం, నోబల్ ఎంపవర్మెంట్ వారిచే సంయుక్తంగా నిర్వహించూ మెగా జాబ్ మేళా - 2025ను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ తెలిపారు. బుధవారం పట్టణంలోని ఏరియా జీఎం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ జాబ్ మేళాకు బెల్లంపల్లి, మందమర్రి పరిసర ప్రాంతాలకు చెందిన సుమారు 7 వేల మంది నిరుద్యోగ యువతీ యువకులు హాజరవుతుండగా, ఈ మెగా జాబ్ మేళా కు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ జాబ్ మేళాలో సుమారు 70 ప్రముఖ కంపెనీలు పాల్గొంటుండగా, సుమారు 7 వేల మంది నిరుద్యోగ యువత ప్రయోజనం పొందే దిశగా ఏర్పాట్లు చేయడం జరుగుతున్నాయన్నారు. ఈ జాబ్ మేళాలో ముఖ్యంగా మ్యానుఫ్యాక్చరింగ్, రిటైల్, ఐటి, నాన్ ఐటీ, డిజిటల్ మార్కెటింగ్, సర్వీస్ సెంటర్లకు చెందిన ప్రముఖ సంస్థల్లో నియామకాలు చేపట్టి, సాధ్యమైనంతవరకు అదే రోజు నియమాకాలకు పత్రాలు పొందే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని వివరించారు. సింగరేణి సంస్థ కేవలం బొగ్గు ఉత్పత్తికే పరిమితం కాకుండా యువత ఉపాధి అవకాశాలు కల్పించడంలో ముందుంటుందని, సింగరేణి సిఎండి ఎన్ బలరాం నాయక్ ఆదేశాలతో స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి సహకారంతో ఈ మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉద్యోగాల కోసం సుదీర్ఘ ప్రాంతాలకు వెళ్లకుండా వారి సొంత ప్రాంతంలోనే వివిధ రంగాల ప్రముఖ కంపెనీలో ఉద్యోగాలు పొందేలా ఈ వేదికను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ వేదికతో స్థానిక యువత ఉజ్వల భవిష్యత్తుకు పునాది పడుతుందని ఆశిస్తున్నట్లు, భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జీఎం విజయ్ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఐఈడీ ఎస్ఈ కిరణ్ కుమార్, సీనియర్ పర్సనల్ అధికారి సత్యనారాయణ, నోబెల్ ఎంపవర్మెంట్ స్టేట్ మేనేజర్ గోగర్ల శోభన్ బాబు లు పాల్గొన్నారు.

# సాలుర అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ ఎత్తి వేత...







టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

సాలుర మండల కేంద్రం లోని అంతర్ రాష్ట్ర చెక్ పోస్టును బుధవారం ఎత్తివేశారు. తెలంగాణ, మహా రాష్ట్రల సరిహద్దులో సాలూర శివారులోని అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ ఏర్పాటు చేశారు. ఎక్సైజ్,కమర్షియల్ టాక్స్, రవాణా శాఖ సిబ్బంది ఉండేవారు. రాక పోకలలో ఉండే వాహనాలను, వాహ నాలకు సంబంధించిన పాత్రలను తనిఖీ చేసేవారు.జిఎస్టి అమలు కావడంతో కమర్షియల్ టాక్స్ అధికారులను చెక్ పోస్ట్ ల నుంచి మినహాయించారు.దేశ వ్యాప్తంగా చెక్ పోస్టు లను ఎత్తి వేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వభాగంగా అధికారులు సాలూర చెక్ పోస్టును ఎత్తి వేశారు.సాలూర చెక్ పోస్ట్ వద్ద ఉన్న సూచిక బోర్డులు,బారి కేడ్లను, కార్యాలయ బోర్డులను తొలగించారు. కార్యాలయాన్ని ఖాళీ చేస్తూ కార్యాలయంలోని రికార్డులను కట్టలు కట్టి సంచులలో నింపారు.

# తిమ్మాపూర్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

## రాష్ట్ర గిడ్డంగుల మేనేజింగ్ డైరెక్టర్ కొర్రి లక్ష్మి.....

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:


ఖరీఫ్ పంట కాలంలో పండించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం రాష్ట్ర గిడ్డంగుల మేనేజింగ్ డైరెక్టర్ కొర్రి లక్ష్మి బాన్సువాడ సబ్ కలెక్టర్ కొప్పిశెట్టి కిరణ్ మయి తో కలిసి తిమ్మాపూర్ గ్రామంలో ప్రారంభించారు. అంతకుముందు లక్ష్మీదేవి చిత్రపటానికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి, కొబ్బరికాయలు కొట్టారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు. కేంద్రంలో ఉన్న రికార్డులు, రిజిస్టర్లు ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రైతులు, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
23-10-2025
9

# 'యాదాద్రి' డీసీసీ పీఠం ఎవరికో?

- ఎవరు యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ కింగ్!
- అధిష్టానానికి 6గురి పేర్లు.
- జిల్లా పార్టీలో ప్రభావితం చేసే ఐదుగురి పేర్లను సిఫారసు
- ఇద్దరేసి వ్యక్తులను బీర్ల ఐలయ్య, కుంభం అనిల్ కుమార్ రెడ్డిలు అంతర్గతంగా మద్దతు
- ఏఐసిసి అబ్జర్వర్ నివేదిక ఆధారంగా వన్ టు వన్ సమావేశం ఎంపిక ప్రక్రియ ప్రారంభం
- కాంగ్రెస్ బలంగా, పటిష్టంగా ఉంటేనే ప్రభుత్వాలు అంటున్న ఎఐసిసి పరిశీలకులు
- డిసెంబర్ మొదటి వారంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పేర్ల ప్రకటన




టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి జిల్లా ప్రతినిధి

ఎన్నో దశాబ్దాల అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవులు ఎంపికను ఎఐ సిసి అధిష్టానం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. తెలంగాణలో జిల్లాల వారీగా డిసిసి అధ్యక్ష పదవుల కోసం అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను ప్రారంభించేందుకు అబ్జర్వర్లను జిల్లాల వారీగా నియమించింది. నియమించబడ్డ ఏఐసీసీ అబ్జర్వర్లు ఆచరణాత్మకమైన నివేదికలను సిద్ధం చేసి పంపాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది. ఈ ప్రక్రియ కన్న ముందు అధిష్టానం తెలంగాణలోని జిల్లాలలో గుర్తించిన పార్టీ ఆశవాహుల వారీగా షార్ట్ సర్వేను నిర్వహించింది. అబ్జర్వర్లు ఆయా నియోజకవర్గాల ఎంపీలు, ఎమ్మెల్యేల గైడ్లెన్స్ మాత్రమే తీసుకోవాలి తప్ప, ఏ సి సి నిర్దేశించిన సూత్రాలను తూచా తప్పకుండా పాటించాలని దిశ నిర్దేశం చేసి పంపింది. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఆశించే అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించిన అనంతరం వారు ఎంత కాలం నుండి పార్టీ నియామనిబంధన కాటుబడి ఉన్నారు, పార్టీ పట్ల వారు నిబద్ధత కలిగి పనిచేశారా! పార్టీ నిర్మాణానికి దీర్ఘకాలికంగా పనిచేస్తూ పార్టీ బలాన్ని పెంచేందుకు ఉపయోగ పడ్డారా!! అంతేకాకుండా వారిలో సామాజిక సమతుల్యం, కలిగి ఉన్నారా వంటి అంశాలను గుర్తించాలని ఎఐసిసి ఇంతకుముందే సూచించినట్టు సమాచారం. అంతేకాకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి కోసం దరఖాస్తు చేసుకున్న వారు వారు ప్రాతినిధ్య వహించే జిల్లాలలో కలిగి ఉన్న నియోజకవర్గాల్లోని కార్యకర్తలలో మాస్ అనుబంధం కలిగిఉన్నారా అన్న విషయంపై కులాన్ కుశంగా పరిశీలించాలని కోరింది. అంతేకాకుండా ఎఐసిసి సూచనల మేరకు డిసిసి పదాల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో సామాజిక న్యాయం, కార్యకర్తలను బ్యాలెన్స్ చేయడమే గాక కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల పట్ల విశ్వాసం క్యాడర్ మధ్య అంతర్గత విభాగాలు ఏర్పడిన ఇప్పుడు పరిష్కరించే స్థాయిలో వారిలో మానసిక ధైర్యం తో పాటు ప్రజాసేవ చేసే దృక్పథం ఉందా లేక స్వార్థపరమైన జుట్టు దాన్ని కలిగి ఉన్నారా, విమర్శలను ధరించే సామర్థ్యం వారిలో ఉందా అన్న విషయాలను వన్ టు వన్ సమావేశంలో గమనించాలని అబ్జర్వర్లకు సూచించింది.

దరఖాస్తు చేసుకున్న ప్రతి అభ్యర్థి అధికారాన్ని ఆశించకుండా సంస్థగతంగా పార్టీ నిర్మాణానికి కృషి చేసే దృక్పథం పాటు స్థానిక మీడియాతో తత్ సంబంధాలు కలిగి ఉన్నారా అన్న విషయంపై అబ్జర్వర్లు గమనించాలని, ఈ మేరకే అధిష్టానం ఇంతకుమునుపే రహస్య షార్ట్ సర్వే నిర్వహించుకున్న విషయాన్ని గమనించాలని కోరింది. ఈ మేరకు సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవులకు ఆశించే ఆశావాహుల నుండి దరఖాస్తులను స్వీకరించటానికి విచ్చేసిన వారికి, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి లతోపాటు,ఇరు నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు వారిని ఘనంగా స్వాగతం కి సన్మానించారు. అనంతరం ముఖ్య నాయకులు ప్రసంగించిన అనంతరం నియోజకవర్గాల వారీగా నాయకులతో పార్టీ బలోపేతం, ప్రస్తుత పరిస్థితులపై అభిప్రాయాలను తీసుకున్నారు. మరుసటి రోజు ఆశావాహుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తూ ప్రశ్నల వర్షం కురిపించారు. యాదాద్రి జిల్లా వ్యాప్తంగా ఎన్ని బ్లాకులున్నాయి,బూత్ స్థాయి నుండి పార్టీ పటిష్టపరిచేందుకు ఎటువంటి కృషి చేస్తారు? పార్టీ నడిపేందుకు మీ దగ్గర ఉన్న ఆర్థిక వనరులు, స్థోమయత ఏంటి? అనేక ప్రశ్నలతో వన్ టు వన్ ఇంట్రాక్షన్ చేస్తూ దరఖాస్తులను స్వీకరించారు.

**యాదాద్రి జిల్లా వ్యాప్తంగా మంది ఆశావాహులు 1. అందం సంజీవ రెడ్డి, 2. పోత్నాక్ ప్రమోద్ కుమార్3. బర్రె జహంగీర్,4.రాజు గౌడ్. 5మల్లేష్ గౌడ్,6.ప్రవీణ్ రెడ్డి,7. బి శ్రీకాంత్ 8.పృథ్వీ గౌడ్9.తడక వెంకటేష్,9.వనం చంద్రశేఖర్,10.శంకర్ నాయక్,11.సైదులు గౌడ్,12. అతహర్,13. నూతి రమేష్, 14, పిట్టల బాలరాజు, 15, ఎస్ రాజ్య లక్ష్మీ,16, పున్న రమేష్,17. బంద్రు శోభారాణి 18. నీలం పద్మ,తో పాటు మరో ఇద్దరు** డిసిసి అధ్యక్ష పదవి కోసం దరఖాస్తు చేసుకున్నారు.

వీరందరికీ రంగారెడ్డి జిల్లా మేడిపల్లి లోని టు లిప్స్ హెటల్లో కేవలం దరఖాస్తు చేసుకున్న ఆశావాహులను అబ్జర్వర్ పిలిపించి మరో సారి వన్ టు వన్ ఇంట్రాక్షన్ సమావేశాన్ని నిర్వహించారు. దరఖాస్తు చేసుకున్న ఆశావాహలలో చాలామంది మండల స్థాయిలోని గ్రామాలలో ప్రాచుర్యం లేనివారు జిల్లా పార్టీని ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు.వన్ టు వన్ ఇంట్రాక్షన్ నిర్వహిస్తున్న సందర్భంగా టూ లిప్స్ హెటల్ కు బంద్రు శోభారాణి చేరుకున్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం దరఖాస్తును అబ్జర్వర్కు అందజేయడంతో శరత్ రౌత్ ఆమెకు ప్రశ్నలు వర్షం కురిపించి 2023లో పార్టీలో చేరిన మీరు ఎలా డిసిసి పదవిని కోరుకుంటున్నారని ప్రశ్నించడం తో విస్తుపోయిన ఆమె హెటల్ నుండి వెనుతిరిగారు. ఆలేరు, భువనగిరి నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ముందుగా అందం సంజీవరెడ్డి పేరును అబ్జర్వర్ ముందు సూచించినట్లు సమాచారం. అయితే ఉమ్మడి జిల్లా నియోజకవర్గాల డిసిసి అధ్యక్షుల ఎంపిక సమయంలో సీక్వెన్స్ మారితే ఎందుకైనా మంచిదంటూ ఆలేరు నియోజకవర్గం నుండి శంకర్ నాయక్ పేరును, భువనగిరి నియోజకవర్గం నుండి తడక వెంకటేశం పేర్లను అంతర్గతంగా అబ్జర్వర్ తో వారిరువురు సూచించినట్లు సమాచారం. ముఖ్యంగా దరఖాస్తులు చేసుకున్న ఆశావహులతో ఆయన మాట్లాడేటప్పుడు మీకు డిసిసి పదవి రాకుంటే మరో పేరు సూచించమని అడుగగా మెజారిటీ ఆషావాహులు అందం సంజీవరెడ్డి పేరు సూచించినట్లు విశ్వసనీయ సమాచారం. విశ్వసనీయ సమాచార మేరకు ఏఐసీసీ అబ్జర్వర్ శరత్ రౌత్ అధిష్టానానికి సమర్పించిన నివేదికలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి కోసం సూచించిన పేర్లు ఈ విధంగా ఉన్నట్లు సమాచారం అందులో

**1.అందం సంజీవరెడ్డి(బీర్ల ,కుంభం మద్దతు), 2. తడక వెంకటేశం (కుంభం,)3. శంకర్ నాయక్,(బీర్ల) 4. పోట్నక్ ప్రమోద్ కుమార్ టి పి సి సి మద్దతు),5. బర్రె జాంగర్,6 తంగళ్ళపల్లి రవికుమార్** పేర్లతో కూడిన లిస్టు తో పాటు,జిల్లా లో నెలకొని ఉన్న పార్టీ పరిస్థితులను వివరంగా అధిష్టానానికి అందచేసిన్నట్లు తెలిసింది. అంతేగాక యాదాద్రి భువనగిరి జిల్లా పార్టీ లో అత్యంత ప్రభావితం చూపే మరో ఐదుగురి పేర్లతో కూడిన లిస్టును కూడా అధిష్ఠానికి అందజేసిన్నట్లు సమాచారం. డిసిసి అధ్యక్ష పదవి ఎంపికలు అధిష్టానం వద్ద రిజర్వేషన్ల సీక్వెన్సీ లో ఏమైనా మార్పులు వస్తే ఎందుకైనా మంచిదని ఆలేరు, భువనగిరి నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ఒకరు బీసీ పేరును, మరొకరు ఎస్టీ పేరును సూచించినట్లు విశ్వసనీయ సమాచారం. ఏది ఏమైనా కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయి నుండి పటిష్ట పరచడమే లక్ష్యంగా క్యాడర్ ను భవిష్యత్తు తరాల కోసం పోలోపేతం చేస్తేనే ప్రభుత్వాలు ఏర్పడతాయని ఏఐసిసి పరిశీలకులు శరత్ రౌత్ టైమ్స్ అఫ్ వార్త తో తెలిపారు. అంతే గాక కొంతమంది నేతలు కాంగ్రెస్ పార్టీతో సుదీర్ఘ అనుభవం, సంబంధం లేకున్న, కేవలం ఎమ్మెల్యే తో తిరిగినంత మాత్రాన జిల్లాస్థాయి నేతల్లా ఫీలవుతున్నట్లు తాను వన్ టూ వన్ ఇంట్రాక్షన్ లో గ్రహించి నట్లు రాకేష్ రౌత్ టైమ్స్ ఆఫ్ వార్తతో వివరించారు, యాదాద్రి జిల్లా గురించి సమగ్ర సమాచారం ఏ ఒక్కరి దగ్గర కనిపించలేదని ఆయన అన్నారు. అంతేగాక కాంగ్రెస్ పార్టీలో యువతను ప్రోత్సహించడంతో భవిష్యత్తు తరాలకు పునాది వేయగలిగిన వారౌతామని శరత్ రోత్ టైమ్స్ అఫ్ వార్త తో తెలిపారు.

**ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా గత రెండు సంవత్సరాలుగా కొనసాగుతున్న అందం సంజయ్ రెడ్డి పదవీకాలం మరో రెండు సంవత్సరాలు ఉన్నందున తనకే డిసిసి పదవి దక్కే అవకాశం ఉందని ఆయన భావిస్తున్నారు.**

## ఘనంగా అష్ఫాకుల్లా ఖాన్, కొమురం భీం జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు అష్ఫాకుల్లా ఖాన్, ఆదివాసి గిరిజనుల ఆరాధ్య దైవం కొమురం భీమ్ జయంతి వేడుకలు మాజీ ఆర్మీ జవాన్, సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది రాజేష్ కుమార్ పివ్వాల్, రాణి పివ్వాల్ దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జే పురుషోత్తం తో కలిసి అష్ఫాకుల్లా ఖాన్, కొమురం భీం చిత్రపటాలకు పూల మాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జే పురుషోత్తం మాట్లాడుతూ, అష్ఫాకుల్లా ఖాన్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం షాజహాన్ పూర్ ముస్లిం కుటుంబంలో జన్మించి, చిన్న వయస్సులోనే దేశభక్తి భావాన్ని పెంపొందించుకొని, దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఆసక్తిని పెంచుకోవడం తో పాటు మహాత్మా గాంధీ చేపట్టిన సహాయ నిరాకరణ ఉద్యమంతో పలు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నాడని వివరించారు. చిన్నతనం నుండే దేశ స్వాతంత్ర్యం కోసం వీరోచితంగా పోరాడి, దేశం కోసం వీర మరణం పొందాడని ఆయన సేవలను కొనియాడారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి దేశభక్తిని పెంపొందించుకోవడంతో పాటు స్వాతంత్ర్య సమర యోధులను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివాసి గిరిజనుల ఆరాధ్య దైవమైన కొమురం భీమ్ ఆదివాసి గిరిజనుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసి, అమరుడయ్యాడని కొనియాడారు. అనంతరం రాజేష్ కుమార్ పివ్వాల్ మాట్లాడుతూ, విద్యార్థులలో దేశభక్తి భావాన్ని పెంపొందించే లక్ష్యంతో పాఠశాలలో స్వాతంత్ర సమరయోధుల, మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం జీవన్, పి తిరుపతి, జి దేవమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## శిక్షణ అందించేందుకు సంస్థల నుండి ప్రతిపాదనల స్వీకరణ

### జిల్లా అల్ప సంఖ్యాక సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని నిరుద్యోగ మైనారిటీ (ముస్లిం, బౌద్ధ, పార్సి, సిక్కు, జైన) యువకులకు తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆదేశాల మేరకు స్వల్పకాలిక నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించడం కొరకు ప్రభుత్వ, ప్రసిద్ధ ప్రైవేట్ సంస్థల నుండి ప్రతిపాదనలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా అల్ప సంఖ్యాక సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి బుధవారం ప్రకటనలో తెలిపారు. వివిధ ప్రొఫెషనల్, ఐటి రంగాలలో నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అనుబంధమైన ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల ద్వారా ఉచిత శిక్షణ అందించబడుతుందని, ఇందు కొరకు ఆయా సంస్థల నుండి ప్రతిపాదనలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రతిపాదనల ద్వారా విద్యావంతులైన నిరుద్యోగ మైనారిటీ యువతకు ప్రస్తుత ఉద్యోగ మార్కెట్ లో అధిక డిమాండ్ ఉన్న రంగాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఎంపికైన సంస్థలు శిక్షణ ఇవ్వడమే కాకుండా, శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు కూడా కల్పించవలసి ఉంటుందని తెలిపారు. సంస్థ రిజిస్ట్రేషన్, ఇన్ కార్పొరేషన్ సర్టిఫికెట్ వివరాలు, చిరునామా, సంప్రదింపు నెంబర్, నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అనుబంధ సర్టిఫికెట్ (తప్పనిసరిగా), గత 3 ఆర్థిక సంవత్సరాల ఆదాయ పన్ను రిటర్న్, ఆడిట్ నివేదికలు, గత 3 సంవత్సరాలలో అందించిన నైపుణ్య శిక్షణ ప్రదర్శన, కోర్సు పూర్తి చేసిన సర్టిఫికెట్లు, సంబంధిత ప్రభుత్వ రాష్ట్ర, కేంద్ర సంస్థల ద్వారా జారీ చేయబడిన వర్క్ ఆర్డర్లు, తృతీయ పక్ష అంచనా నివేదిక సంస్థ అందించిన శిక్షణ నాణ్యత పై ధ్రువీకరణ, సంస్థ అందించిన శిక్షణల విజయ గాధలు ఫోటోలు, గత సంవత్సరంలో ఉపాధి కల్పించిన రికార్డులు, బ్యాంకు స్టేట్మెంట్లు తప్పనిసరి, జిల్లాలో ఉన్న శిక్షణ కేంద్రాల వివరాలు, పనిచేస్తున్న సిబ్బంది అర్హతల జాబితా వివరాలతో శిక్షణ సంస్థలు తమ ప్రతిపాదనలను జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయంలోని మొదటి అంతస్తులో గల ఎఫ్ - 5 లోని జిల్లా అల్పసంఖ్యాక సంక్షేమ శాఖ కార్యాలయంలో నవంబర్ 6 లోగా సమర్పించాలని తెలిపారు.

## శ్రీశైలం కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి వివేక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-





జిల్లాలోని కోటపల్లి మండలం రొయ్యలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేత దగాం శ్రీశైలం సోమవారం గోదావరి నది స్నానానికి వెళ్లి, గల్లంతు కాగా, శ్రీశైల మృతదేహం మంగళ వారం ప్రాణహిత నదిలో లభ్యమయ్యింది. చెన్నూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శ్రీశైలం మృతదేహాన్ని బుధవారం రాష్ట్ర కార్మిక, గనుల, ఉపాధి కల్పన శాఖ మంత్రి, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి పరిశీలించి, శ్రీశైలం భౌతిక కాయానికి పూలమాలవేసి, నివాళులు అర్పించారు. అనంతరం శ్రీశైలం కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ, గోదావరి నదిలో స్నానం చేయడానికి వెళ్లి, గల్లంతై కాంగ్రెస్ నేత శ్రీశైలం మరణించడం బాధాకరమని, ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేశారు. శ్రీశైలం మరణం కాంగ్రెస్ కుటుంబానికి తీరని లోలు అని, శ్రీశైలం కుటుంబా నికి అన్ని విధాలుగా సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఇలాంటి సంఘటనలు మరల జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజలు నదుల్లో స్నానం చేయడానికి వెళ్ళినప్పుడు జాగ్రత్తగా ఉండాలని, సమూహంగా మాత్రమే నదీ స్నానానికి వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాబు యాదవ్ ఆధ్వర్యంలో కైతలాపూర్‌లో ఘనంగా సదర్ ఉత్సవాలు...

### ముఖ్య అతిథిగా గోల్డ్ మాన్ దర్గా చిన్న గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ కైతలాపూర్ లో ఘనంగా సదర్ ఉత్సవాలు.. కైతలాపూర్ సదర్ పండగ ఉత్సవాల సందర్భంగా కైతలాపూర్ వాసి పిల్లి బాబు యాదవ్ ఆధ్వర్యంలో సదర్ ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహించారు. సదర్ ఉత్సవాల సందర్భంగా ఆత్మీయ కలయిక అనే నినాదంతో అందరిని ఒక దగ్గరికి చేర్చి అలైబలై నిర్వహించారు. దున్నపోతుల ఈ ఉత్సవాల లో విన్యాసాలతో వచ్చిన ప్రతి ఒక్క యాదవ సోదరులకు శాలు వాకప్పి, కండువాలతో సత్కరించడం జరిగింది. ఈ సదర్ ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా గోల్డ్ మాన్ దర్గా చిన్న గౌడ్ , మూసాపేట్ కార్పొరేటర్ మహేందర్ యాదవ్, మహేష్ యాదవ్, భాషా,




శ్రీశైలం యాదవ్,పాల్గొన్నారు నియోజకవర్గంలోనీ నాయకులు బందు మిత్రులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999